ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

సంపుటి - 02 సంచిక -86 పేజీలు - 08 వెల - 04/- మంగళవారం 7 జనవరి 2025

# భారత్‌లో ప్రవేశించిన హెచ్‌ఎంపీవీ

**భారత్‌లో ప్రవేశించిన హెచ్‌ఎంపీవీ**

**రెండు కేసులు నమోదు...**

**ధృవీకరించిన అధికారులు**

**భయాందోళనలు ప్రజలు**

న్యూఢిల్లీ,జనవరి 6 ఆంధ్ర ప్రగతి
కరోనా వైరస్‌కు పుట్టినిల్లుగా చెప్పుకునే చైనాలో హ్యూమన్ మెటాప్న్యూ మోవైరస్ తీవ్రంగా వ్యాప్తి చెందుతోన్న విషయం తెలిసిందే. వైరస్ రోగులతో అక్కడి ఆసుపత్రులు, శ్మశానవాటికలు కిక్కిరిసిపోతున్నట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా హెచ్‌ఎమ్‌పీవీ వైరస్ ఇతర దేశాలకు కూడా వ్యాపిస్తోంది. తాజాగా భారత్‌లో రెండు రెండు కేసులు వెలుగుచూశాయి. కర్ణాటక రాజధాని



బెంగళూరులోని బాప్టిస్ట్ ఆసుపత్రిలో 3, 8 నెలల చిన్నారులకు ఈ వైరస్ పాజిటివ్‌గా తేలింది. ఈ విషయాన్ని భారత వైద్య పరిశోధన మండలి సోమవారం ధృవీకరించింది. ఈ నేపథ్యంలో ఈ కొత్త వైరస్ లక్షణాలు, నివారణ చర్యల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. మిగతాది 2లో..

## అభిమానుల మృతి... పరిహారం ప్రకటించిన పవన్ కల్యాణ్



**రాజమహేంద్రవరంలో 'గేమ్ ఛేంజర్' ప్రీ రిలీజ్ ఈవెంట్**

**ఈ వేడుకలో పాల్గొని తిరిగి ఇంటికి వెళుతున్న క్రమంలో రోడ్డు ప్రమాదం**

**ఈ దుర్ఘటనలో ఆరవ మణికంఠ, తోకాడ చరణ్ మృత్యువాత**

**ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పవన్**

**మృతుల కుటుంబాలకు చెరో రూ.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటన**

'గేమ్ ఛేంజర్' ఈవెంట్‌కు హాజరై తిరిగి వెళుతుండగా రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఇద్దరు అభిమానుల కుటుంబాలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరిహారం ప్రకటించారు. జనసేన తరఫున రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఈ ఘటనపై ఆయనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన కాకినాడ–రాజమండ్రి రోడ్డును గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. పాడైపోయిన రోడ్డును కొంతకాలంగా బాగు చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ వేడుకలో పాల్గొని తిరిగి ఇళ్లకు వెళుతున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కాకినాడ జిల్లా గైగోలుపాడుకు చెందిన ఆరవ మణికంఠ, తోకాడ చరణ్ ప్రమాదవశాత్తు మృతిచెందడం బాధించిందని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు జనసేనాని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.




## చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ

**ప్రారంభోత్సవ కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి**

**కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్న ప్రధాని మోదీ**

**ఈ టెర్మినల్ ద్వారా సికింద్రాబాద్, కాచిగూడ స్టేషన్‌లపై ఒత్తిడి తగ్గుతుందన్న ప్రధాని**

## ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

**: నాదెండ్ల మనోహర్**

**8న విశాఖ వస్తున్న ప్రధాని మోదీ**

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్న ప్రధాని**

**ప్రధాని పర్యటన ఏర్పాట్లను సమీక్షించిన నాదెండ్ల, అనిత**

జనవరి 6 ఆంధ్ర ప్రగతి
ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 8న విశాఖ పర్యటనకు వస్తుండడం తెలిసిందే. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో, మోదీ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత సమీక్ష చేపట్టారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం అధికారులతో సమావేశం నిర్వహించారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అధికారులకు స్పష్టం చేశారు.



# ప్రతి ఇంటిలో సౌర విద్యుత్




**కుప్పంలో సూర్య ఘర్' సోలార్ పైలట్ ప్రాజెక్టు**

**ప్రతి ఇంటిలో నెలకు 200 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి**

**ఏడాదికి రూ.4వేల విలువైన కరెంట్ ఉచితంగా వినియోగం**

**'స్వర్ణ కుప్పం విజన్-2029' డాక్యుమెంటరీని ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు**

చిత్తూరు,జనవరి 6 ఆంధ్ర ప్రగతిమన ఇళ్లపై మనమే కరెంట్ ఉత్పత్తి చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. సౌర, పవన విద్యుత్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చామని.. వీటి కారణంగా ప్రజలపై బిల్లుల భారం తగ్గుతుందన్నారు. కుప్పం నియోజకవర్గంలోని నడిమూరు గ్రామంలో 'సూర్య ఘర్' సోలార్ పైలట్ ప్రాజెక్టును చంద్రబాబు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రతి ఇంటిలో నెలకు 200 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి చేసుకొనేందుకు అవకాశం ఉందన్నారు. 60 యూనిట్లు వాడుకోవచ్చు.. మిగతా 120 యూనిట్లను గ్రిడ్‌కు అనుసంధానం చేయొచ్చన్నారు. ఏడాదికి రూ.4వేల విలువైన కరెంట్ ఉచితంగా వినియోగించుకోవచ్చని, అదనంగా మరో రూ.5వేలు వరకు ఆదాయం వస్తుందని సీఎం వెల్లడించారు. మిగతాది 2లో..





## ఈడీ ఎదుట విజయసాయిరెడ్డి

జనవరి 6ఆంధ్ర ప్రగతి
వైసీపీ సీనియర్ నేత, ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి ఈడీ విచారణకు హాజరయ్యారు. కాకినాడ సీ పోర్టు వాటాల బదిలీలో ఆరోపణలు ఎదుర్కొంటున్న విజయసాయిపై ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ ఎఫ్ఐఆర్ ఆధారంగా విచారణకు రమ్మంటూ ఈడీ విజయసాయిరెడ్డికి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో జనవరి 6 సోమవారం నాడు హైదరాబాద్ బషీర్ బాగ్ లోని ఈడీ కార్యాలయానికి విజయసాయిరెడ్డి వచ్చారు. గత ప్రభుత్వంలో కాకినాడ సీపోర్టు, కాకినాడ సెజ్లో వాటాలను బలవంతంగా బదిలీ చేయించుకున్నారని కాకినాడ సీపోర్టు చైర్మన్ కర్నాటి వెంకటేశ్వరరావు ఏపీ సీఐడీకి ఫిర్యాదు చేశారు. ఈ కేసులో విజయసాయిరెడ్డి ఏ2గా అభియోగాలు ఎదుర్కొంటున్నారు. వైసీపీ సీనియర్ నేత, మాజీ సీఎం జగన్ బాబాయ్ వైవీ సుబ్బారెడ్డి కుమారుడు వై.విక్రాంత్ రెడ్డి ఈ కేసులో ప్రధాన ముద్దాయిగా సీఐడీ కేసు పెట్టింది. అదేవిధంగా విజయసాయిరెడ్డి అల్లుడు సోదరుడు, అరబిందో డైరెక్టర్ పెనక శరత్రాచంద్రారెడ్డిని ఏ3గా చేర్చారు. గత నెలలోనే విచారణకు రమ్మని విజయసాయికి ఈడీ నోటీసులు జారీ చేయగా, పార్లమెంట్ సమావేశాలు ఉన్నందున తాను రాలేనని, మరో రోజు సూచిస్తే వస్తానని ఈడీకి ఎంపీ విజయసాయి లేఖ రాసిన విషయం విధితమే. దీంతో 6వ తేదీన రావాల్సిందిగా ఈడీ సూచించడంతో ఆయన ఈ రోజు హాజరయ్యారు. కాకినాడ సీపోర్టులో రూ.3,600 కోట్ల విలువైన షేర్లను తక్కువ ధరకే తీసుకున్నారని విజయసాయిరెడ్డి అండ్ కో పై ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందులో మనీలాండరింగ్ జరిగిందనే అనుమానంతో ఈడీ విచారణకు పిలిచింది.

# భారత్‌లో ప్రవేశించిన హెచ్‌ఎంపీవీ

(మొదటి పేజీ తరువాయి)

హ్యూమన్ మెటాన్యూమోవైరస్‌ను(హెచ్‌ఎంపీవీ) మొదట 2001లో గుర్తించారు. 2011-12లో అమెరికా, కెనడా, ఐరోపా ఈ వైరస్ కేసులు నమోదయ్యాయి.

**లక్షణాలు ఏంటి?**

హెచ్‌ఎంపీవీ వైరస్ సోకితే సాధారణంగా దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియా వంటి సమస్యలకు సైతం దారి తీయొచ్చు. సాధారణంగా వైరస్ సోకిన మూడు నుంచి ఆరు రోజుల్లో వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి.

**ఎలా సోకుతుంది?**

దగ్గు, తుమ్ముల నుంచి వచ్చే తుప్పిర్లు ద్వారా వైరస్ వ్యాపిస్తుంది. వైరస్ సోకిన వారికి షేక్‌హ్యాండ్ ఇచ్చినా, తాకినా వైరస్ సోకవచ్చు. వైరస్‌తో కలుషితమైన వస్తువులను తాకి, అవే చేతులతో ముక్కు, మూతి, కళ్లను తాకినా వైరస్ సోకుతుంది.

ఎక్కువ ముప్పు ఎవరికి? పిల్లలు, వయోధికులు, రోగ నిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్న వారికి హెచ్‌ఎంపీవీ ముప్పు అధికం.

**హెచ్‌ఎంపీవీ ఎలా నివారించాలి?**

తరచూ సబ్బుతో కనీసం 20 సెకన్ల పాటు చేతులను శుభ్రం చేసుకోవాలి. శుభ్రం చేసుకోని చేతులతో ముఖాన్ని ముట్టుకోవద్దు. అనారోగ్య లక్షణాలతో ఉన్న వారికి కొంచెం దూరంగా మసులుకోవాలి.

తరచూ ముట్టుకునే వస్తువులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి.

**లక్షణాలు ఉన్నవారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?**

దగ్గేటప్పుడు, తుమ్మేటప్పుడు ముక్కు, నోరుకు టిష్యూ లేదా కర్చీఫ్‌ను అడ్డుపెట్టుకోవాలి. తరచూ కనీసం 20 సెకన్ల పాటు సబ్బు, నీటితో శుభ్రం చేసుకోవాలి. వ్యక్తిగత వస్తువులు ఇతరులు వినియోగించడానికి ఇవ్వొద్దు. అనారోగ్యంగా ఉంటే ఇంటికే పరిమితం అవడం మంచిది.

**హెచ్‌ఎంపీవీకి వ్యాక్సిన్ ఉందా?**

హెచ్‌ఎంపీవీ నివారణకు వ్యాక్సిన్ లేదు. వ్యాధి లక్షణాలను తగ్గించేందుకు, మరిన్ని సమస్యలు తలెత్తకుండా నివారణగా మాత్రమే వైద్య చికిత్సను అందిస్తున్నారు.

**ఇంజిన్‌లో మంటలు.. తప్పిన పెను ప్రమాదం**

న్యూఢిల్లీ,జనవరి 6(ఆర్‌ఎన్‌ఎ) : నేపాల్‌లో ఓ విమానానికి పెను ప్రమాదం తప్పింది. బుద్ధ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానంఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. దీంతో విమానాన్ని కాఠ్‌మాండూ ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. బుద్ధ ఎయిర్‌లైన్స్ విమానం సోమవారం సిబ్బంది సహా మొత్తం 76 మంది ప్రయాణికులతో నేపాల్ రాజధాని కాఠ్‌మాండూలోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి భద్రాపూర్‌కు బయల్దేరింది. అయితే, విమానం గాల్లోకి ఎగిరిన కాసేపటికే సాంకేతిక సమస్య తలెత్తింది. ఎడమవైపు ఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన పైలట్ ఈ విషయాన్ని వెంటనే అధికారులకు తెలియజేశారు. అనంతరం విమానాన్ని త్రిభువన్ ఎయిర్‌పోర్ట్‌కు మళ్లించి అక్కడ సేఫ్‌గా ల్యాండ్ చేశారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ సమస్యపై ఎయిర్‌లైన్స్ స్పందించింది. విమానం ఇంజిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తినట్లు వివరించింది. 'ఇంజిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో విమానాన్ని తిరిగి కాఠ్‌మాండూ ఎయిర్‌పోర్ట్‌కు మళ్లించాం. ఉదయం 11:15 గంటలకు త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. మా సాంకేతిక బృందం ప్రస్తుతం విమానాన్ని తనిఖీ చేస్తోంది. మరో విమానంలో ప్రయాణికులను భద్రాపూర్‌కు పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం' అని బుద్ధ ఎయిర్‌లైన్స్ ఎక్స్ వేదికగా తెలిపింది. 'ఇతర శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగానే హెచ్‌ఎంపీవీ ఉంటుంది. సాధారణ జలుబు, ఫ్లూ మాదిరి లక్షణాలు కనిపిస్తాయి. చిన్నారుల్లో, వృద్ధుల్లో ఈ ఇన్‌ఫెక్షన్ ఎక్కువగా కనిపిస్తుంది' అని కేంద్ర ఆరోగ్యసేవల డైరెక్టర్ జనరల్ డాక్టర్ అతుల్ గోయల్ పేర్కొన్నారు. సీజనల్ శ్వాసకోశ సంబంధింత కేసులను ఎదుర్కొనేందుకు అవసరమైన వైద్య సామగ్రి, పడకలు, ఇతర వసతులతో భారత్ లోని ఆసుపత్రులు సంసిద్ధంగా ఉన్నాయన్నారు. శీతాకాలంలో అవసరమైన జాగ్రత్తలు వహించడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు జన్యు పరివర్తన జరిగిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొనడం మినహాయించి హెచ్‌ఎంపీవీ వైరస్ గురించి పెద్దగా భయపడాల్సిన అవసరం లేదని ఐసీఎంఆర్ మాజీ శాస్త్రవేత్త డాక్టర్ రామన్ గంగాఖేడ్కర్ ఓ మీడియా సంస్థతో చెప్పారు. ప్రస్తుత రకం వైరస్‌తో ఎటువంటి ఆందోళన అవసరం లేదన్నారు. హ్యూమన్ మెటానిమోవైరస్ అనేది ఇదివరకే తెలిసిన వైరస్. ప్రపంచవ్యాప్తంగా పిల్లల్లో సంభవించే శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లలో 12శాతం వరకు ఇదే కారణమవుతోందని అంచనా. రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ ని పోలి ఉండే ఈ వైరస్.. ఇతర శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల మాదిరిగానే కనిపిస్తుంది. తక్కువ రోగనిరోధక శక్తి కలిగిన వాళ్లలోనే ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. కొన్ని సందర్భాల్లో మాత్రమే ఆసుపత్రిలో చికిత్స అవసరం అవుతుంది. సాధారణంగా 11ఏళ్ల చిన్నారుల్లోనే ఎక్కువగా కనిపిస్తుంది. తొలిసారిగా దీనిని 2001లో నెదర్లాండ్స్‌లో 28 మంది చిన్నారుల్లో గుర్తించారు. ఈ క్రమంలో దేశంలో అత్యున్నత మెడికల్ బాడీ అయిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ బాంబు పేల్చింది. హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ ఇప్పటికే భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా 'సర్క్యులేషన్'లో ఉందని హెచ్చరించింది. అయితే శ్వాసకోశ వ్యాధుల పెరుగుదలను ఎదుర్కొనేందుకు భారత్ సన్నద్ధంగా ఉందని తెలిపింది. దేశంలో మూడు హెచ్‌ఎంపీవీ కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ఐసీఎంఆర్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. కాగా, భారత్‌తో సహా అనేక దేశాల్లో హెచ్‌ఎంపీవీతో సంబంధం ఉన్న శ్వాసకోశ వ్యాధుల కేసులు నమోదైనట్లు ఐసీఎంఆర్ తెలిపింది. ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ (ఐడీఎస్పీ) నెట్‌వర్క్, ఐసీఎంఆర్ డేటా ప్రకారం ఇన్‌ఫ్లూఎంజా లేదా తీవ్రమైన శ్వాసకోశ అనారోగ్యంలో అసాధారణ కేసుల పెరుగుదల పరిస్థితి దేశంలో లేదని పేర్కొంది. ఈ వైరస్ వ్యాప్తి పరిస్థితిని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించింది. అలాగే హెచ్‌ఎంపీవీ వ్యాప్తి ట్రెండ్‌ను ఈ ఏడాది అంతా ఐసీఎంఆర్ ట్రాక్ చేస్తుందని వివరించింది. హెచ్‌ఎంపీవీ వైరస్ కలకలం సృష్టిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ పరిధిలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రజలకు కీలక విజ్ఞప్తి చేసింది. 'నమస్కారం ముద్దు, హ్యాండ్‌షేక్ వద్దు' అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించింది. షేక్ హ్యాండ్స్ కారణంగా వైరస్ ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందే అవకాశం ఉందని తెలిపింది. సీజనల్ వ్యాధులు తరుచుగా పిల్లలు, వృద్ధుల్లో అధికంగా వచ్చే అవకాశం ఉందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రభు కుమార్ తెలిపారు. హెచ్‌ఎంపీవీ వైరస్ వ్యాప్తి చెందితే శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. కాబట్టి వీలైనంత వరకు ఈ వైరస్ నివారణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. వైరస్ సోకిన వారికి షేక్‌హ్యాండ్ ఇచ్చినా, తాకినా వైరస్ సోకవచ్చు. దగ్గు, తుమ్ముల నుంచి వచ్చే తుప్పిర్లు ద్వారా కూడా వైరస్ వ్యాపిస్తుందని తెలిపారు. ఈ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో చల్లని గాలులకు దూరంగా ఉండడంతో పాటు దూర ప్రయాణాలను వాయిదా వేసుకుంటే మంచిదని చెప్పారు. ప్రతి ఒక్కరూ విధిగా మాస్కు ధరించాలి. తరుచుగా సబ్బు లేదా శానిటైజర్‌తో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. జన సమూహాలకు దూరంగా ఉండాలి.. భౌతిక దూరం తప్పనిసరిగా పాటించాలి. రోగ నిరోధక శక్తిని పెంపొందించే ఆహారం తీసుకోవాలి. వీలైనంత వరకు ఇంట్లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. జలువు, దగ్గు విపరీతంగా ఉంటే.. తప్పనిసరిగా డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు.

# ప్రతి ఇంటిలో సౌర విద్యుత్

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు భవిష్యత్తులో కరెంట్ బిల్లు కట్టే భారం ఉండదన్నారు. ఈ సందర్భంగా 'స్వర్ణ కుప్పం విజన్-2029' డాక్యుమెంటరీని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘనంగా ఆవిష్కరించారు. కుప్పంలోని ద్రవిడ యూనివర్సిటీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్యుమెంటరీని సీఎం చంద్రబాబు విడుదల చేశారు. అంతకుముందు నడిమూరు గ్రామంలో సోలా సోలరైజేషన్ పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులు, మంత్రులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'అసాధ్యం అన్న వాటిని సుసాధ్యం చేసి నిరూపించిన పార్టీ తెలుగుదేశం. విజన్-2020 తయారు చేసినప్పుడు చాలా మంది విమర్శించారు. ఒక డైరెక్షన్ లేకుండా జీవితాల్లో ఎవ్వరూ పైకి రాలేరు. ఏ వ్యక్తి అయినా సరే పద్ధతి ప్రకారం పని చేయగలిగితే జీవితంలో ఏదైనా సాధించే స్థితికి చేరుతారు. తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే ప్రజలకు శాపాలుగా మారుతాయి. సరైన నిర్ణయాలు తీసుకుంటే చరిత్ర మారిపోయే పరిస్థితి ఉంటుంది. మన తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు దేశ ప్రధాని అయిన తర్వాత అనేక ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టారు. ఈ సంస్కరణల వల్ల ఆయన దేశం దశదిశ మార్చారన్న విషయం మనందరం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. మన్మోహన్ సింగ్ కూడా మంచి ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి మరవలేని వ్యక్తిగా నిలిచారు. ద్రవిడ యూనివర్సిటీ రావడానికి కారణం నందమూరి తారక రామారావు. బాగా కష్టపడితే 2030 నాటికి ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రపంచంలోనే భారత్ నెంబర్ వన్‌గా నిలుస్తుంది. అమెరికాలో అమెరికన్ల తలసరి ఆదాయం కంటే భారతీయులు, తెలుగు వారిదే ఎక్కువని చెప్పారు.

## ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

బహిరంగ సభకు తీసుకువెళుతున్న ప్రతి ఒక్కరిని మరల సురక్షితంగా వారి గ్రామంలో దించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆర్టీసీ బస్సులు పర్యవేక్షణకు సంబంధించి కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగులో ఇబ్బందులు రాకుండా సమన్వయం చేసుకోవాలని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, అందరి సహకారంతో మోదీ పర్యటన విజయవంతం చేద్దామన్నారు. హెూం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, మండలాల నుంచి వచ్చే వాహనాలు ట్రాఫిక్ నియంత్రణపై ముందస్తు ప్రణాళిక తయారు చేసుకోవాలని, రూట్ మ్యాప్ తయారు చేసుకోవాలని, అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ

### ప్రారంభోత్సవ కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

జనవరి 6 ఆంధ్ర ప్రగతి

ప్రధాని నరేంద్రమోదీ హైదరాబాద్‌లోని చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా వర్చువల్‌గా పాల్గొన్నారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. రూ.413 కోట్లతో అత్యాధునిక సాంకేతికత, సౌకర్యాలతో నిర్మించిన ఈ టెర్మినల్‌ను గత ఏడాది డిసెంబర్ 28న ప్రారంభించాల్సి ఉంది. కానీ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కారణంగా వాయిదా పడింది.టెర్మినల్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ... కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మెట్రో నెట్ వర్క్ వెయ్యి కిలోమీటర్లకు పైగా విస్తరించినట్లు చెప్పారు. తెలంగాణ, జమ్ము కశ్మీర్, ఒడిశాలలో కొత్త కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయన్నారు.చర్లపల్లి టెర్మినల్ ద్వారా సికింద్రాబాద్, కాచిగూడ స్టేషన్లపై ఒత్తిడి తగ్గుతుందన్నారు. దేశవ్యాప్తంగా హైస్పీడ్ రైళ్ల కోసం డిమాండ్ పెరుగుతోందని తెలిపారు. వందేభారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లను అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. దశాబ్ద కాలంలో రైల్వే కొత్త రూపు సంతరించుకుందన్నారు. రైల్వేల ఆధునికీకరణ దేశం ముఖచిత్రాన్ని మార్చిందని వ్యాఖ్యానించారు.ఒక్కో అడుగు వేసుకుంటూ దేశంలో కొత్త పుంతలు తొక్కిస్తున్నామన్నారు. రైల్వే రంగంలో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఆధునికీకరణతో పాటు ప్రయాణికులకు సౌకర్యాలు మెరుగుపరుస్తున్నామన్నారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. వందే భారత్ రైళ్లలో స్లీపర్ వంటి సౌకర్యాలు కల్పించనున్నట్లు చెప్పారు.

# ఏపీలో మొత్తం ఓటర్ల సంఖ్య 4,14,40,447

## మహిళా ఓటర్ల సంఖ్య 2,10,81,814 - పురుష ఓటర్లు 2,02,88,543

**వివరాలు వెల్లడించిన ఏపి ఎన్నికల సంఘం**

అమరావతి,జనవరి 6 ఆంధ్ర ప్రగతి

ఆంధ్రప్రదేశ్‌లో 2025 జనవరి 1 నాటికి తుది ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించింది. ఏపీలో మొత్తం ఓటర్ల సంఖ్య 4,14,40,447గా ఉందని ఎన్నికల సంఘం వెల్లడించింది. వారిలో మహిళా ఓటర్ల సంఖ్య 2,10,81,814, పురుష ఓటర్లు 2,02,88,543 మంది ఉన్నారు. సర్వీసు ఓటర్లు 66,690 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 3400 మంది ఉన్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది.

18-19 ఏళ్ల మధ్య వయసున్న ఓటర్లు 5,14,646 మంది ఉన్నారు. రాష్ట్రంలో 46,397 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే 232 పోలింగ్ కేంద్రాలు పెరిగాయని పేర్కొంది.

ఏపీలో తుది ఓటర్ల జాబితాను ప్రకటించింది రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి.. ఆ తుది జాబితా ప్రకారం ఏపీలో మొత్తం ఓటర్ల సంఖ్య 4,14,40,447కు పెరిగింది.. అందులో పురుష ఓటర్ల సంఖ్య 2,03,52,816గా ఉండగా.. మహిళా ఓటర్ల సంఖ్య 2,10,84,231గా ఉంది.. ఇక, థర్డ్ జెండర్ ఓటర్ల సంఖ్య 3400గా ప్రకటించింది ఈసీ.. వెలగపూడి చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం నుంచి ఈ జాబితాను విడుదల చేశారు.. గతంలో పోలిస్తే పోలింగ్ స్టేషన్ల సంఖ్య 46,165 నుండి 46,397కి పెరిగింది. ముసాయిదా ఓటర్ల జాబితాలు గత ఏడాది అక్టోబర్ 29వ తేదీన ప్రచురించబడ్డాయి.. అయితే, అభ్యంతరాలను 28 నవంబర్ 2024 వరకు స్వీకరించామని.. అభ్యంతరాలకు పరిష్కారం చూపి, కొత్త ఓటర్లను చేర్చిన తర్వాత తుది ఓటర్ల జాబితాలు 6 జనవరి 2025న ప్రచురించినట్టు ఈసీ పేర్కొంది.. దీంతో.. గతంలో 2,02,83,021 ఉన్న పురుష ఓటర్ల సంఖ్య 2,02,88,543కి పెరగగా.. మహిళా ఓటర్ల సంఖ్య 2,10,67,377 నుంచి 2,10,81,814 చేరింది.. ఇక థర్డ్ జెండర్ ఓట్లు 3,394 నుంచి 3,400కి పెరగగా.. మొత్తం ఓటర్ల సంఖ్య 4,13,53,792 నుంచి 4,13,73,757 పెరిగినట్టు ఈసీ పేర్కొంది.. సర్వీస్‌లో ఉన్న పురుష ఓటర్లు 64,273.. మహిళా ఓటర్లు 2,417.. ఇతర సర్వీసుల్లో ఉన్న ఓటర్లలో పురుషులు 2,03,52,816 మంది.. మహిళా ఓటర్లు 2,10,84,231.. థర్డ్ జెండర్ 3,400గా ఉండడంతో.. మొత్తం ఓటర్ల సంఖ్య 4,14,20,935 నుంచి 4,14,40,447కి పెరిగినట్టు ఏపీ ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది ..

## 27లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

### మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

అమరావతి,ఆంధ్ర ప్రగతి ధాన్యం సేకరించిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఆదివారం నాటికి 27లక్షల మెట్రిక్ టన్నులు సేకరించామని చెప్పారు. ధాన్యం సేకరణపై మంత్రి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. '4,15,066 మంది రైతుల నుంచి ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం సేకరించాం. వైకాపా హయాంలో కేవలం 2 లక్షల మంది రైతుల నుంచే ధాన్యం కొన్నారు. ధాన్యం సేకరించిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నాం. రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.6,083.69 కోట్లు జమ చేశాం. వైకాపా హయాంలో ధాన్యం డబ్బులు కూడా సక్రమంగా ఇవ్వలేదు. రైతుల కుటుంబాల్లో కూటమి ప్రభుత్వం సంక్రాంతి సందడి తెచ్చింది'అని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## మెటానిమో వైరస్ కేసులతో ఏపి అప్రమత్తం

### వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

అమరావతి,జనవరి 6 ఆంధ్ర ప్రగతి కర్ణాటక, గుజరాత్‌లో హ్యూమన్ మెటానిమో వైరస్ కేసులు బయటపడిన నేపథ్యంలో అప్రమత్తమైనట్లు ఏపీ వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్రానికి వైరస్ వల్ల ఎలాంటి ముప్పు లేదని ఇప్పటికే ఐసీఎంఆర్ ప్రకటించిందని స్పష్టం చేశారు. నూతన వైరస్‌పై వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించినట్లు చెప్పారు. కావాల్సిన వైద్య పరికరాలను సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు. 'పరీక్షలు నిర్వహించేందుకు ల్యాబ్‌లను కూడా సిద్ధంగా ఉంచాం. యాంటీ డ్రగ్ డోస్ మందులను సిద్ధం చేస్తున్నాం. రాష్ట్రంలో నూతన ప్రొటోకాల్ అమలు చేస్తున్నాం' అని మంత్రి వెల్లడించారు.

## పేర్ని నాని కేసులో 8 వరకు ఆంక్షలు అమలు

అమరావతి,జనవరి 6 ఆంధ్ర ప్రగతి

రేషన్ బియ్యం మాయం వ్యవహారంలో వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నాని దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. పేర్నినానిపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దంటూ గతంలో జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను 8వ తేదీ వరకు పొడిగించింది. పిటిషన్‌పై తదుపరి విచారణను 7వ తేదీకి వాయిదా వేసింది. రేషన్ బియ్యం మాయం కేసులో పేర్ని నానిని ఏ6గా చేరుస్తూ మచిలీపట్నం తాలూకా పీఎస్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు. నాని ఆదేశాల మేరకే లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. కేసు నమోదైన నేపథ్యంలో ఆయన పరారీలో ఉన్నారు.

# టిడిపి నేతలపై దాడి కేసు

## పిన్నెల్లి అనుచరుడు కిశోర్‌కు రిమాండ్



పల్నాడు,జనవరి 6 ఆంధ్ర ప్రగతి టిడిపి నేతలు బొండా ఉమా మహేశ్వరరావు, బుద్దా వెంకన్నపై దాడి కేసులో నిందితుడు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రధాన అనుచరుడు తురకా కిశోర్‌కు మాచర్ల జూనియర్ సివిల్ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. హైదరాబాద్‌లో పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని కలిసేందుకు వస్తున్నాడన్న సమాచారం మేరకు విజయపురి సౌత్ ఠాణా ఎస్సై షఫీ బృందం రెండ్రోజుల క్రితం హైదరాబాద్‌కు వెళ్లింది. ఈ క్రమంలో ఉదయం కిశోర్‌ను, అతని సోదరుడు శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకుని.. మాచర్లకు తీసుకొచ్చారు. కిశోర్‌పై మూడు హత్యాయత్నాలతోపాటు మరో ఏడు ఇతర కేసులున్నాయి. ఆదివారం అతడిని హైదరాబాద్‌లో అరెస్టు చేసిన ఏపీ పోలీసులు.. కోర్టులో హాజరుపరిచారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం రెండు వారాల రిమాండ్ విధించింది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అరాచకాలకు పాల్పడటంతో నమోదైన కేసుల నేపథ్యంలో మే 22న పిన్నెల్లి సోదరులు హైదరాబాద్‌కు పారిపోయారు. అప్పటి నుంచి వారి అనుచరులు కూడా అజ్ఞాతంలోకి వెళ్లారు. తరువాత పిన్నెల్లి సోదరులిద్దరూ ముందస్తు బెయిల్‌పై బయట ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆరు నెలలుగా కిశోర్.. బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న తన అన్న శ్రీకాంత్ వద్దే ఉన్నట్లు సమాచారం. గత స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా వైకాపా నేతలు మాచర్ల నియోజకవర్గంలోని బొదిలవీడులో తెదేపా వారిని నామినేషన్లు వేయనీయకుండా కిశోర్ అడ్డుకున్నారు. దీంతో పార్టీ ఎన్నికల పరిశీలకులుగా బొండా ఉమ, బుద్దా వెంకన్నలను చంద్రబాబు అక్కడికి పంపారు. వీరి కారు మాచర్ల సాగర్ రింగ్‌రోడ్డు వద్దకు రాగానే కర్రలు, కత్తులతో సిద్ధంగా ఉన్న వైకాపా నేతలు దాడులకు తెగబడ్డారు. బొండా ఉమ, బుద్దా వెంకన్నలు ప్రయాణిస్తున్న కారు అద్దాల్లో నుంచి పెద్ద కర్రలతో కిశోర్ వారిపై దాడి చేశాడు. ఈ వీడియోలు అప్పట్లో సంచలనం రేకెత్తించాయి. ఆ దాడిలో వారిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. అతడిపై చర్యలు తీసుకోవాలంటూ తెదేపా నేతలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు అతడిని ఆదివారం అరెస్టు చేశారు.

# మహిళలకు విద్యార్థులకు ఇబ్బందిగా మారిన వైన్ షాప్ ను తక్షణమే తొలగించాలి.

-ఓర్వకల్లు గ్రామ మధ్యలో ఉన్న వైన్ షాప్ ను తొలగించి ఊరు బయట ఏర్పాటు చేయాలి.
-సిపిఎం సిపిఐ మండల కార్యదర్శులు బి నాగన్న ఏ రమేష్ డిమాండ్.

ఆంధ్ర ప్రగతి ఓర్వకల్లు జనవరి 06:
ఓర్వకల్లు మండలం ఓర్వకల్లు గ్రామ మధ్యలో ఉన్న వైన్ షాపును పరిశీలించి వైన్ షాప్ ముందు నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం సిపిఐ పార్టీల మండల కార్యదర్శులు బి నాగన్న ఏ రమేష్ రైతు సంఘం మండల కార్యదర్శి సుధాకర్ కెవిపిఎస్ మండల కార్యదర్శి రామకృష్ణ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓర్వకల్లు మండలం ఓర్వకల్లు గ్రామంలో గత వైసిపి ప్రభుత్వం హయం నుండి ఊరి మధ్యలో వైన్ షాప్ ఏర్పాటు చేశారని దీనివల్ల మహిళలు ప్రజలు విద్యార్థులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వైన్ షాప్ ఓర్వకల్లు మిడుతూరు ప్రధాన రహదారిలో ఉండడంతో సాయంత్రం మరియు ఆదివారం పూట రోడ్డుపై వాహనాలు నిలపడం మరియు ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులు తప్ప తాగి ఇక్కడే గొడవలు పడడం రోడ్డు పక్కన పడడం మూత్ర విసర్జన చేయడం లాంటి పనులు చేస్తున్నారని దీనివల్ల అటుగా వెళ్లే మహిళలు విద్యార్థులు వ్యవసాయ కార్మికులు ప్రజలు




తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని విమర్శించారు ఇప్పటికైనా ప్రభుత్వం మరియు అధికారులు స్పందించి ఇక్కడ ఉన్న వైన్ షాప్ ను ఊరి బయట ఏర్పాటు చేయవలసిందిగా డిమాండ్ చేశారు లేని పక్షంలో గ్రామ ప్రజలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో స్థానికులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డును పరిశీలించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 06:
నంద్యాల పట్టణంలోని 34 వ వార్డు దేవనగర్ నందు గత డిసెంబర్ లో జరిగిన మున్సిపాలిటీ సమావేశంలో పాసైన రోడ్డును అక్కడ ఉన్నటువంటి కౌన్సిలర్లు , ప్రజలు అక్కడ రోడ్డు వేయడం ద్వారా చాలామంది ఇల్లు పోతాయని ఆ రోడ్డు కాకుండా దాని పక్కనే ఇంకొక రోడ్డు వేయడానికి అవకాశం ఉందని వాల్మీకి మహర్షి గుడి పక్కన స్థలం ఉందని ఆ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకొని పోవడంతో మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఈరోజు దేవనగర్ లోని రోడ్లను పరిశీలించడం జరిగింది అనంతరం అక్కడ ప్రజలతో మాట్లాడుతూ త్వరలో ఈ రోడ్డు సమస్యను పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జైనాబి , మహబూబ్ వలి, మాజీ కౌన్సిలర్ దస్తగిరి, పబ్బతి వేణు, చాబోలు ఇలియాస్ అక్బర్ , సాయిరాం, సాయినాథ్ , బాబు , ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి.

## సీఐటీయూ డిమాండ్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 06:
నంద్యాల జిల్లాలోని గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి. ఏసు రత్నం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలలో వీధులను శుభ్రపరుస్తూ మురికి కాలువలను క్లీన్ చేస్తూ ప్రభుత్వ అధికారులు గ్రామాలకు వచ్చినప్పుడు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలు చేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులకు నెలనెలా జీతాలు ఇవ్వకుండా అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు అన్నారు. ఇప్పటికి రెండుసార్లు 15 ఫైనాన్స్ నిధులు వచ్చిన స్వచ్ఛ భారత్ కార్మికులకు అరకొర వేతనాలు ఇచ్చారు. ఇప్పటికీ స్వచ్ఛభారత్ కార్మికులకు 10 నుంచి 16 నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయి. కొన్ని గ్రామాలలో స్వచ్ఛభారత్ కార్మికులను తొలగించి వారికి రావలసిన వేతన బకాయిలు కూడా ఇవ్వకుండా సర్పంచులు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వేతనాలు అడుగుతే బడ్జెట్ లేదు అసలు



మీరు పనే చేయలేదని చెప్పేసి స్వచ్ఛభారత్ కార్మికులకు చేసిన పనికి కూడా వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారు. వేతనాలు ఇప్పించాల్సిన ఎంపీడీవో ఈవోఆర్డి పంచాయతీ కార్యదర్శులు ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ స్వచ్ఛభారత్ కార్మికుల కడుపులు కొడుతున్నారు. జిల్లా కలెక్టర్ జిల్లా డిపిఓ జిల్లావ్యాప్తంగా స్వచ్ఛభారత్ కార్మికులకు రావలసిన పెండింగ్ వేతనాల పైన సమాచారం తెప్పించుకొని వేతనాలు ఇవ్వనిసర్పంచుల పైన అధికారుల పైన వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు ఇవ్వని పక్షంలో జిల్లావ్యాప్తంగా కార్మికులను సమీకరించి ఆందోళన చేయాల్సి వస్తుందని వారు తెలిపారు. ఈరోజు నంద్యాలలో పాములపాడు మండలం ఇస్కాల గ్రామానికి చెందిన స్వచ్ఛభారత్ కార్మికులు 16 నెలల పెండింగ్ వేతనాల కోసం బనగానపల్లె మండలం కైప గ్రామానికి చెందిన స్వచ్ఛభారత్ కార్మికులు తమకు రావాల్సిన 10 నెలల వేతనాల కోసం జిల్లా కలెక్టర్ కలిసి మెమొరాండం ఇవ్వడం జరిగింది. చిన్న ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య భావాన్ని ప్రదర్శించకుండా చేసిన పనికి వేతనాలు ఇచ్చి వాళ్ళ కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు. ప్రభుత్వం 680 జీవ తీసుకొని వచ్చి నేటికి నాలుగు సంవత్సరాలు కావస్తున్న నెలకు పదివేల వేతనం జీవ అమలు కావడం లేదు. చెత్త బండ్లు రిపేరుకు డబ్బులు ఇవ్వడం లేదు. డ్రెస్సులు మాస్కులు చెప్పులు డ్రెస్సులు ఇవ్వడం లేదు. వెంటనే జిల్లా డిపిఓ చర్యలు తీసుకొని స్వచ్ఛభారత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేకపోతే సిఐటియు నాయకత్వంలో ఆందోళన చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివలింగం స్వాములు తిరుపతయ్య చిన్న లింగస్వామి ప్రభావతి భారతి తదితరులు కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

# వ్యక్తిగత అర్జీలు అందజేత కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 06:
సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సచివాలయాల దగ్గర ఇల్లు లేని నిరుపేదలకు పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి, ఇల్లు నిర్మించేందుకు రూ. 5లక్షలు హౌసింగ్ లోన్లు ఇవ్వాలని ఇల్లు లేని వారితో గ్రామ వార్డు సచివాలయంలో వ్యక్తిగత అర్జీలు ఇప్పించడం జరిగింది. రెండో విడత వ్యక్తిగత అర్జీలు ఈనెల 10వ తారీఖు ఎమ్మార్వో కార్యాలయంలో ఇచ్చే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సీపీఐ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సీపీఐ పట్టణ




కార్యదర్శి కె ప్రసాద్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ 2024 వ సంవత్సరం నవంబర్ నెల 18వ తేదీన సీపీఐ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలో 5000 వేల వ్యక్తిగత అర్జీలను గ్రామ, వార్డు సచివాలయలలో అందజేశామన్నారు. ఈనెల 10 వ తేదీన రెండవ విడత వ్యక్తిగత అర్జీలను ఎమ్మార్వో కార్యాలయంలో అందజేసే కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలని అయన కోరారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 32 లక్షల మందికి ఇంటి స్థలాలు ఇచ్చి, పక్కా ఇల్లు నిర్మించేందుకు 1,80,000/ ఇస్తానని చెప్పి నివాసాలకు అనుగుణంగా లేని ప్రాంతాలలో స్థలాలు కేటాయించడం వల్ల ఇప్పటికి ఆ ప్రాంతలలో నివాస స్థలాలు ఏర్పాటు చేసుకోలేదన్నారు. ఇప్పుడు వచ్చిన రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు నివాసయోగ్యంగా ఉండే స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు హౌసింగ్ లోన్లుఇచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పొందిన నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 06:
వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ కు ది అమెరికా యూనివర్సిటీ గ్లోబల్ పీస్ సంస్థ వారిచే సోషల్ సర్వీస్ విభాగంలో గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది. డాక్టర్ అమీర్ బాష అనేక సంవత్సరాల నుండి సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ తనదైన గుర్తింపును పొందడం జరిగింది. ఇందులో భాగంగా మెడికల్ క్యాంపులు, స్వచ్ఛంద సంస్థల లో ఉన్న చిన్నారులకు, అనాధలకు, వృద్ధులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ, అదేవిధంగా సమాజంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను, మహిళలను ఆర్థికంగా సామాజికంగా చేయూతనందిస్తూ సేవా కార్యక్రమాలలో ముందుండేవారు. వీరి విశిష్ట సేవలను గుర్తించిన ది అమెరికన్ యూనివర్సిటీ గ్లోబల్ పీస్ సంస్థ దాల్మిల్ అమీర్ గారిని గౌరవిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి సోషల్ సర్వీస్ గౌరవ డాక్టరేట్ అందించడం జరిగింది.

# హౌసింగ్ బోర్డ్ కాలనీ నివాసితుల స్థలాలకు భద్రత

## -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 06:
హౌసింగ్ బోర్డ్ కాలనీలోని నివాసితుల స్థలాల భద్రతకు భరోసా కల్పిస్తూ జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఉత్తర్వుల ప్రతులను పంపిణీ చేశారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ లో భాగంగా నంద్యాల పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ నివాసుల స్థలాల భద్రత ఉత్తర్వుల ప్రతులను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ హౌసింగ్ బోర్డులోని సర్వే నంబర్లు 2317, 2319, 2320, 2315, 2313 లలోని 49.40 ఎకరాలలోని 537 ప్లాట్ కు సంబంధించిన ప్లాట్లకు హౌసింగ్ బోర్డ్ నంబర్లు వేసుకొని భూ ఆక్రమణదారులు విక్రయాలు జరిపారన్నారు. ఇందుకు సంబంధించి వార్తాపత్రికలలో ప్రతికూల వార్తలు రావడంతో హౌసింగ్ బోర్డు కాలనీలోని సర్వే నంబర్లను నిషేధిత జాబితాలో ఉంచారన్నారు. వీటన్నింటిని సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవోలు, మండల తాసిల్దార్ నుండి రికార్డులు తెప్పించుకొని సమగ్ర విచారణ జరిపి కలెక్టరేట్లోని సెక్షన్ సూపర్డెంట్, సిబ్బంది, జాయింట్ కలెక్టర్ ప్రతిపాదనల మేరకు సంబంధిత కాలనీవాసులకు నిషేధిత జాబితా నుండి తొలగిస్తూ తదుపరి రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్వహించుకునేందుకు ఉత్తర్వులను జారీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# ముక్కోటి ఏకాదశి మహోత్సవమునకు ఎన్ఎండి ఫయాజ్ కు ఆహ్వానం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 06:
నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో వెలసిన శ్రీ మద్దిలేటి నరసింహస్వామి వారి దేవస్థానం నందు 08-01-2025 నుండి 11-01-2025 వరకు జరుగు ముక్కోటి ఏకాదశి మహోత్సవ కార్యక్రమంనకు టిడిపి రాష్ట్ర యువనాయకుడు ఎన్ఎండి ఫయాజ్ ని దేవస్థానం సూపర్డెంట్ మానిపాటి రవికుమార్ ఆహ్వానించడం జరిగింది.అనంతరం స్వామివారి డైరీని, చిత్రపటాన్ని , క్యాలెండర్ ను, ప్రసాదాలను వారికి అందజేయడం జరిగింది.

# ఎస్సీ , ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ డైరీని ఆవిష్కరించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 06:నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎస్సీ , ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ డైరీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎన్.ఆర్.ఇ. జిఎస్ అధ్యక్షులు శ్రీ కే.జి నాయక్, శ్రీనివాసులు ఈసీ, మనోహర్, ఏపీవో అన్నపురెడ్డి దేవదాస్ మరియు సంఘ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విలేఖరి రవి పార్థివ దేహానికి నివాళులర్పించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 06: నంద్యాల ఈనాడు మాజీ బ్యూరో సీనియర్ జర్నలిస్టు రవి ఆకస్మిక మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ వారి పార్థివ దేహానికి న్యాయశాఖ మరి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ నివాళులర్పించి, అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. విలేఖరి రవి ఆకస్మిక మరణం తీరని లోటని. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరి, కృపాకర్, జోసఫ్, జార్జ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వాలంటర్ గురించి తప్పుగా మాట్లాడిన మంత్రి నారా లోకేష్ వెనక్కి తీసుకోవాలి.




ఆంధ్ర ప్రగతి ఎమ్మిగనూరు జనవరి 06: వాలంటర్ వ్యవస్థ గురించి తప్పుగా మాట్లాడిన మంత్రి నారా లోకేష్ మాటను వెనక్కి తీసుకోవాలని ఏపీ గ్రామ వాడు వాలంటరీ యూనియన్ అనుబంధం సిఐటియు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు అనంతరం ఎమ్మార్వో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. వాలంటర్ నాయకుడు సురేష్ అధ్యక్షత వివరించారు. సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గోవిందు రాముడు మాట్లాడుతూ గతంలో ఎన్నికల హామీలు ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి మంత్రులు నిలబెట్టుకోవాలని, ఈ సందర్భంగా గుర్తు చేశారు వాలంటరీ వ్యవస్థ లేదు పేరు లేదు అంటూ వాలంటీర్లు గురించి తప్పు తప్పుగా మాట్లాడుతూ అవమానించడం సిగ్గు చేటు అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులతో విలియతాండం ఆడుతుందన్నారు. కావున వెంటనే వాలంటర్ను వీధుల్లోకి తీసుకొని పెండింగ్లో ఉన్న వేతనాలను ఇవ్వాలన్నారు. అదేవిధంగా తీసుకొని 10000 వేతనం ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు లేకపోతే రాబోయే కాలంలో వాలంటర్స్ అందర్నీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు కావున ఇప్పుడైనా సీఎం ఉగాదిలో పో వాలంటీర్లకు గుడ్ న్యూస్ చెప్పాలని అన్నారు ఈ కార్యక్రమంలో వాలంటీర్లు నవీన్, శిరీష ,ఈశ్వరి, పుష్ప, నాగవేణి ,పార్వతి , లక్ష్మి ,రవికుమార్, మధు,భీమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# లారీ డ్రైవర్ మృతికి సంతాపం వ్యక్తం చేసిన డోన్ మోటార్ వర్కర్స్ యూనియన్.



ఆంధ్రప్రదేశ్ డోన్ జనవరి 06: డోన్ పట్టణం త్రివర్ణ కాలనీకి చెందిన డి.వెంకట రాముడు స్వగ్రామం కొచ్చెరువు అనారోగ్యంతో ఆదివారం సాయంత్రం మృతి చెందాడు.ఆయన మృతికి డోన్ మోటార్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.శివరాం సంతాపం వ్యక్తం చేశారు.సోమవారం మృతుని స్వగృహంలో ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు.మృతునికి భార్య రాజేశ్వరి ఒక కుమారుడు,ఒక కుమార్తె కలిగి ఉన్నారు.కొచ్చెరువు గ్రామం డ్రైవర్లు,క్లీనర్ల నుండి సమకూరిన 30 వేల రూపాయలను ఆ గ్రామం డ్రైవర్ల తరఫున శివ రంగస్వామి,ధనలక్ష్మి నాయక్,నడిపినాయక్ మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో యేసురత్నం,మద్దిలేటి,వెంకటరాముడు,శ్రీనివాసులు తదితర డ్రైవర్లు,క్లీనర్లు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు.

# ఓబులంపల్లి లో యువకుడు ఆత్మహత్య.!

## -ఆర్థిక ఇబ్బందులతో నిరుద్యోగ యువకుని ఆత్మహత్య.

ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జనవరి 06: ఆళ్లగడ్డ మండలంలోని ఓబులంపల్లి గ్రామానికి చెందిన మల్లికార్జున(25)అనే యువకుడు ఆర్థిక ఇబ్బందుల కారణంగా గత 28 రోజుల క్రితం ఇంటిలో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్సకై తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక ఆదివారం మృతి చెందాడు. వ్యవసాయంలో నష్టాలు రావడంతో పాటు, చదువుకున్నా నిరుద్యోగిగా మిగిలిపోవడంతో మనస్థాపానికి గురై బలవన్మరణకి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు మల్లికార్జున కు గత ఎడాది వివాహం జరిగింది. ప్రస్తుతం భార్య గర్భవతిగా ఉంది. మల్లికార్జున మృతితో కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు.



# గురురాజా లో అట్టహాసంగా ఇంట్రా స్కూల్ క్రికెట్ టోర్నమెంట్.






ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 06: నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీ నందు గల శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఇంట్రా స్కూల్ గర్ల్స్ సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించినట్లుగా స్కూల్ డైరెక్టర్ పి షేక్షావలి రెడ్డి తెలిపారు. గర్ల్స్ క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పి దస్తగిరి రెడ్డి, నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం ప్రెసిడెంట్ డాక్టర్ వసుధా రాణి, వైస్ ప్రెసిడెంట్ మాధవి ,గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ పి మౌలాలి రెడ్డి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, డాక్టర్ లక్ష్మీప్రసన్న అతిథులుగా విచ్చేశారు. ముందుగా క్రికెట్ టోర్నమెంట్ క్రీడా పతాకాలను ఆవిష్కరించారు .క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అంతర్ పాఠశాలలో భాగంగా బాలికలకు ప్రత్యేకంగా ఈ సర్కిల్ క్రికెట్ క్రీడను 14 బృందాలుగా ఏర్పాటు చేసి ఘనంగా ఈ క్రీడలు నిర్వహించినట్లుగా చైర్మన్ దస్తగిరి రెడ్డి



తెలిపారు. బాలికలకు అన్ని రంగాల యందు మమేకం చేస్తూ విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలని సదుద్దేశంతో ఈ క్రీడలు నిర్వహిస్తున్నామని వివరించారు. అతిథులుగా విచ్చేసిన డాక్టర్ వసుధారాణి డాక్టర్ మాధవి మాట్లాడుతూ గర్ల్స్ కు ప్రత్యేకంగా ఈ క్రీడలు నిర్వహించడం చాలా సంతోషించదగ్గ విషయం ఇటువంటి క్రీడలు నిర్వహించడం వలన అమ్మాయిలు శారీరక దృఢత్వం కలిగి ,ఒత్తిడి తగ్గి, మేధస్సు వికసించడానికి ఇటువంటి క్రీడలు ఎంతో దోహదపడతాయి .అమ్మాయిలు ప్రతి రంగంలో రాణిస్తున్నారు అనడానికి ఇటువంటి క్రీడలే నిదర్శనం గురురాజా యాజమాన్యం విద్యార్థులకు చదువుతోపాటు, క్రీడల పట్ల ఆసక్తిని కల్పించి వారిలో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తున్నారు అనడానికి ఇవే తార్కాణం. విద్యార్థులకు శుభాశీస్సులు తెలిపారు.

అతిథులు విజేతలకు మెమొంటో తో పాటు గోల్డ్ మరి సిల్వర్ మెడలను అందజేసి విజేతలకు అభినందన తెలిపారు.అనంతరం విద్యాసంస్థల డైరెక్టర్లు పి .మౌలాలి రెడ్డి, షేక్షావలి రెడ్డి అతిథులకు జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ అసోసియేషన్ సెక్రటరీ డి .నాగరాజు భరత్ రెడ్డి ,ఓబులేష్, రాజేష్ గార్లు పాల్గొన్నారు.

# దేవాలయాలను నిర్వహించుకునే సత్తా హిందువులకు వుంది

**-కోటేశ్వర శర్మ**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జనవరి 06: మన ఆలయాలను మన సంప్రదాయం ప్రకారమే నిర్వహించుకుందామని విశ్వ హిందూ పరిషత్ కేంద్రీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి కోటేశ్వరశర్మ అన్నారు. దేవాలయాల వంశపారంపర్య ధర్మకర్తలు, అర్చకులు, అక్కడి భక్తులు కలిసి ఉమ్మడిగా సహకారభావంతో, భక్తితో ఆలయాలు నిర్వహించుకుంటాం. అందులో ప్రభుత్వ జోక్యం ఉండనక్కరలేదని, దానికి అయోధ్య దేవాలయమే ఓ ఉదాహరణ అని వివరించారు. స్వయం ప్రతిపత్తి ఇవ్వాలనే డిమాండ్ తో దేశవ్యాప్తంగా చేపట్టిన ఉద్యమంలో భాగంగా మొదటగా విజయవాడ సమీపంలోని కేసరపల్లి వద్ద విశ్వహిందూ పరిషత్ ఆదివారం హైందవ శంఖారావం నిర్వహించింది.

ఒకరోజులో రెండున్నర లక్షల భక్తులకు దర్శనాలు సాఫీగా అయోధ్యలో జరుగుతుంటే అలాంటి వ్యవస్థను మన ఊళ్ళో మన ప్రజలు, మన భక్తులు కలిసి ఎందుకు ఏర్పాటు చేసుకోలేము? చేసుకోగలమని ధీమా వ్యక్తం చేశారు. దేవాలయాల వంశపారంపర్య ధర్మకర్తలు, అర్చకులు, అక్కడి భక్తులు కలిసి ఉమ్మడిగా సహకారభావంతో, భక్తితో ఆలయాలు నిర్వహించుకుంటామని, అందులో ప్రభుత్వ జోక్యం ఉండనక్కరలేదని తేల్చి చెప్పారు.




దేవాలయాలకు ఒకేరకమైన కేంద్రీకృత నిర్వహణా పద్ధతి లేదని, ప్రతీ దేవాలయానికీ స్థానిక ఆచార సంప్రదాయాలు, రీతి రివాజులూ ఉంటాయన్నారు.కాబట్టి స్థానిక పెద్దలతో ధార్మిక ట్రస్టుల ఏర్పాటుతో ఆలయాలను నిర్వహించాలి అనే విహెచ్పి కోరుకుంటోందన్నారు. ఆ మేరకు ఒక ముసాయిదాను తయారుచేశామని పేర్కొన్నారు. ప్రతీ దేవాలయానికీ తనదైన ఆగమశాస్త్రం, సంప్రదాయం ఉన్నాయి. ఆ పద్ధతుల్లో గుడులను నిర్వహించాలి. ఆ పద్ధతిలో దేవాలయాల నిర్వహణ స్వతంత్రంగా జరగాలన్నారు.దేవాలయాల నిర్వహణ ఎవరు చేస్తారు విహెచ్పియా, ఆర్ఎస్ఎస్ ఆ అని అడుగుతున్నారని, హిందూ సమాజం నిర్వహిస్తుందని, హిందూ సమాజానికి ఆ శక్తి ఉందని స్పష్టం చేశారు.ధనానికి లోటు లేదు. నిర్వహణా సామర్థ్యానికి లోటు లేదు. హిందువుల్లో అన్ని రకాల శక్తియుక్తులు కలిగినవారు ఉన్నారన్నారు.కొన్ని రోజుల క్రితం జీయర్ స్వామీజీ దేవాలయాల విషయంలో నిరహార దీక్ష చేపట్టారని,ఆ రోజు నుంచీ ఆంధ్రలో దేవాలయాలను ప్రభుత్వం పెత్తనం నుంచి వెనక్కు తీసుకోవాలన్న ఉద్యమం మొదలైందన్నారు.ఆరోజు జియ్యరు స్వామి, పెజావర్ స్వామి ప్రారంభించిన దీక్షను హిందూ సమాజం సరిగ్గా అర్థం చేసుకోలేదని, తర్వాత తిరుపతిలో మార్పు చేర్పుల మీద చిన్నజీయర్ స్వామి పెద్ద ఉద్యమం ప్రారంభించారని, ఆ ఉద్యమం సఫలం కాలేదనిపించిందని, అందరూ కలసి చేద్దామనుకున్నా సాధ్యం కాలేదన్నారు.తర్వాత కమలానంద భారతి స్వామీజీ రంగప్రవేశం చేసారు. ఊరూరా జనజాగ్రుతి చేశారని, రథయాత్రతో రాష్ట్రంలో ప్రతీ దేవాలయం గురించి వివరాలు సేకరించారన్నారు. ప్రతీ దేవాలయాల ఆస్తుల వివరాలు, వాటిలో అన్యాక్రాంతం అయిన వివరాలు సేకరించారు. దేవాలయాల్లో ఆస్తుల వివరాలతో బోర్డులు పెట్టించింది ఆయనే అని తెలిపారు.అలా ఈ ఉద్యమానికి ఎప్పుడో పునాది పడింది.విహెచ్పి ఆవిర్భావ సమయం నుంచే దేవాలయాల విముక్తి గురించి ఉద్యమాల నిర్మాణం ప్రారంభించిందని తెలిపారు.బ్రిటిష్ ప్రభుత్వం 1959లో తమిళనాడు ఎండోమెంట్స్ చట్టం రూపొందించారని, ఈస్టిండియా కంపెనీ, తర్వాత బ్రిటిష్ ప్రభుత్వం చేసిన చట్టాల ద్వారా ఆలయాల నిధుల దుర్వినియోగం ప్రారంభమైందని తెలిపారు.ఆ తర్వాత తమిళనాడు, దాని ఆధారంగా ఆంధ్రప్రదేశ్ దేవదాయ శాఖలు ఏర్పడ్డాయి.

# దళిత మహిళకు న్యాయం చేయాలి.

ఆంధ్ర ప్రగతి కర్నూలు జనవరి 06: దళితుల ఇంటిపై పెట్రోల్ పోసి నిప్పంటించి ఇంటిని బూడిద చేసి 20 లక్షలు ఆస్తి నష్టం కలిగించి నెల రోజులు అవుతున్నా పి ఓ టి యాక్ట్ చట్టం ప్రకారం తాసిల్దార్ అట్రాసిటీ ప్రాంతాన్ని సందర్శించి నష్టాన్ని అంచనా వేసి బాధితులకు న్యాయం చేయాల్సింది పోయి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ దళితులపై దాడులు జరుగుతున్న అట్రాసిటీ ప్రాంతాన్ని సందర్శించకుండా నిర్లక్ష్యం చేయడం తగదు,బాధితులకు సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా రావాల్సిన ఆర్థిక సహాయం నిధులు మంజూరు చేయాలని కర్నూలు జిల్లా కలెక్టర్ పి రంజిత్ భాష ని బాధితులతో కలిసి



రెపరెజెంటేషన్ సమర్పించినఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండలం చెల్లెలు చలమల గ్రామంలో డిసెంబర్ 5వ తేదీన రాత్రి 7 గంటల సమయంలో మాదిగ అగరమ్మ ఇంటిపై దళితేతర కులానికి చెందినవారు పెట్రోల్ బాటిల్లు తీసుకొని ఆమె ఇంటిపై చల్లి నిప్పంటించి ఇల్లు ని కాల్చి బూడిద చేశారు ఇంటిలో ఉన్న దాదాపు 20 బస్తాల వేరుశనగలు 50 సంచులు ఉల్లిగడ్డలు 8 తులాల బంగారం 60 సంచుల బుడ్డలు 11 లక్షల 50వేల రూపాయలు నగదు ఖాళీ బూడిద అయిపోయాయి ఇల్లంతా బూడిద అయిపోయిన తర్వాత ఫైర్ ఇంజన్ వచ్చి ఆర్పరమైనది ఆలోపే ఇల్లు మొత్తం బూడిదవడంతో ఏమి చేయని స్థితిలో ఫైర్ స్టేషన్ వాళ్ళు ఉండిపోయారు ఇల్లు పై పెట్రోల్ పోసి నిప్పంటించి ధ్వంసం చేసిన వారిపై దేవనకొండ పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నెంబర్ 170/2024 అట్రాసిటీ కేసు నమోదు అయింది కేసు నమోదయి దాదాపు నెలరోజులవుతున్న దేవనకొండ ఎమ్మార్వో గాని పత్తికొండ ఆర్డిఓ గాని ఆ ప్రాంతాన్ని సందర్శించి దళితులకు రక్షణ కల్పించి నష్టాన్ని అంచనా వేసి న్యాయం చేయాల్సిన అధికారులు అట్రాసిటీ ప్రాంతాన్ని సందర్శించకుండా నిర్లక్ష్యం చేయడం న్యాయం కాదు ఇప్పటికైనా రెవెన్యూ వారు అట్రాసిటీ జరిగిన వెంటనే ఆ ప్రాంతాన్ని సందర్శించి బాధితులకు అన్ని రకాలుగా అండగా ఉండి వారికి చట్టం ప్రకారం రావాల్సిన సాంఘిక సంక్షేమ శాఖ ఆర్థిక సహాయం నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ కర్నూలు జిల్లా కలెక్టర్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించడమైనదిస్పందించిన కలెక్టర్ గారు పత్తికొండ ఆర్డిఓ దేవనకొండ ఎమ్మార్వోతో చరవాణి లో మాట్లాడుతూ తక్షణమే చెల్లెలు చలిమల గ్రామానికి పోయి దళితులను సందర్శించి వారికి నిత్యవసర సరుకులు అందజేయాలని తెలపడం అయినది.ఈ కార్యక్రమంలోచుంచు ఎర్రగుడి కత్తి నాగేష్ మాదిగవెంకటేష్ మాదిగ రేగులపాడు కత్తి రమణ మాదిగ చుంచు ఎర్రగుడి మాజీ సర్పంచ్ సుంకన్న మాదిగచెల్లెలు చలమ గ్రామస్తులు రమణ మాదిగ చిన్న ఆంజనేయ మాదిగ సంజప్ప మాదిగ గోవిందు మాదిగ రామాంజనేయులు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 7 జనవరి 2025

# భవన నిర్మాణం కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి.

## -పెండింగ్లో ఉన్న క్లెయిమ్లకు నిధులు విడుదల చేయాలి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 06: నంద్యాల పట్టణం లోని ఇసుక హమాలీలకు ఇసుక రిచ్ లోనే ఉపాధి పనులు కల్పించాలి.కుటమి ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శి లు వి, ఏసురత్నం ఏ, నాగరాజు ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీ ,బాల వెంకట్ లు ప్రధాన కార్యదర్శి లు డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న పై నాయకులు,ఈసందర్భంగా జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులు గా వారు మాట్లాడుతూ..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు సుదీర్ఘ పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డును గత ప్రభుత్వం నిర్వీర్యం చేసి, కార్మికులకు సంక్షేమ పథకాలు అందకుండా 1214 మెమోను తీసుకురావడం బాధాకరమన్నారు. ప్రధానంగా నిర్మాణ కార్మికుల కుటుంబాల్లో పెళ్ళికి, కాన్పుకు, అంగవైకల్యానికి, సహజ మరణం, ప్రమాద మరణం, అన్ రిజిస్టర్డు మరణాల అంత్యక్రియలకు సంక్షేమ బోర్డు నుండి ఆర్థిక సహాయం అందేది, అయితే పై మోమో వల్ల 5 సం?లలో ఒక్క కార్మికునికీ న్యాయం జరగలేదన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో కీలక భాగం నిర్మాణ రంగానిదే ఇలాంటి రంగానికి ప్రధాన వనరు అయిన ఇసుకను పేద, మధ్య తరగతి ప్రజలకు అందని ద్రాక్షలా ధరను పెంచడం, ముడి సరుకుల ధరల విషయంలో ప్రభుత్వ వైఫల్యం వల్ల నిర్మాణ రంగం కుదేలైంది. గడచిన 5 సం?లలో కార్మికులు అనేక కార్యక్రమాలు, పోరాటాలు నిర్వహించిన సందర్భంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల ప్రధాన నాయకత్వం అనేక బహిరంగ సభలలో ఇసుకను ఉచితంగా ఇస్తాం, ముడిసరుకుల ధరలను నియంత్రిస్తామని, సంక్షేమ బోర్డును పునరుద్ధరించి, సంక్షేమ పథకాలను కొనసాగించడమే కాకుండా గత 5 సం?ల పెండింగ్ క్లెయిమ్లకు నిదులు మంజూరు చేస్తామని, గత ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు నుండి పక్కదారి పట్టించిన రూ.1281 కోట్లను తిరిగి వెల్ఫేర్ బోర్డుకు చెల్లించి, నిర్మాణ కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపుతామని కూటమి ప్రభుత్వం వాగ్దానం చేసిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి కూటమి ప్రభుత్వానికి గౌ౹౹ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి రాష్ట్ర కార్మిక సంఘాల తరుపున విజ్ఞప్తులు, వినతులు చేసినా ఇంతవరకు ఏ ఒక్క హామీ కూడా అమలు కాలేదన్నారు సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కే ఎం డి గౌస్ డి లక్ష్మణ్ లో మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఇసుక అమాలీల సమస్య వెంటనే పరిష్కరించాలని గత 20 సంవత్సరాలుగా ఇసుక అమాలీలుగా నంద్యాల పట్టణంలో దాదాపు 200 మంది కార్మికులు పనిచేస్తున్నారని వారికి అయ్యలూరు మెట్ట వద్ద ఉన్న ఇసుక రీచ్ లో ఉపాధి పనులు కల్పించాలని వారు కోరారు న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున కార్మికులను కలుపుకొని ఉద్యమాలు చేస్తామని తెలిపారు ఈ ధర్నా కార్యక్రమంలో ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా నాయకులు తిమ్మయ్య మున్నా కృష్ణ మహబూబ్ బాషా ఇంతియాజ్ రాము నాయకత్వం వహించారు ఈ కార్యక్రమంలో దాదాపు 150 మంది భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్నను కూటమి ప్రభుత్వం గుర్తించాలి.

## -ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చెల్లా వెంకటేష్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 06: నంద్యాల వడ్డే ఓబన్నను కూటమి ప్రభుత్వం గుర్తించి జీవోను త్వరగా విడుదల చేయాలని ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చెల్లా వెంకటేష్ ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా నంద్యాలలోని సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో చెల్లా వెంకటేష్ విలేకరులతో మాట్లాడుతూ బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ దళాలతో ఓబన్న విరోచిత పోరాటం కంపెనీ బలగాలతో విరోచితముగా పోరాడిన వడ్డెర జాతికి చెందిన వడ్డే ఓబన్న 218 వ జయంతి ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అన్నారు. బ్రిటిష్ పరిపాలనలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయద పోరాటంలో సైన్యాధ్యక్షునిగా వడ్డే ఓబన్న పాత్రను పోషించారని తెలిపారు. దట్టమైన అడవిలోనూ సైతం సంచార జాతి తెగల అయిన టువంటి ఒక సైన్యాన్ని ఏర్పాటు చేసి అడవుల్లో సైతం బ్రిటిష్ వారిపై విరోచత పోరాటం చేశారని తొలి తరం స్వాతంత్ర సమరయోధుడు ఆనాడు ప్రాణాలకు తెగించి దేశం కోసం పోరాటం చేసిన ఓబన్న జీవితాన్ని అందరం కూడా ఆదర్శంగా తీసుకుంటున్నామని ఇప్పటికీ ఆనాడు చేసిన పోరాటాలు గుర్తుండి పోయేలా బ్రిటిష్ నరకం సత్యాన్ని ఎదిరించిన మొదటి స్వాత తెల్ల దొరల అక్రమ పన్నులను వసూళ్లపై తిరుగుబాటు పోరాటం చేసిన వడ్డే ఓబన్న అని అన్నారు బ్రిటిష్ వారికి పన్నులు కట్టకూడదని తిరుగుబాటు చేసి తెల్ల దొరల గుండెల్లో దడ పుట్టించిన వీరుడు అన్నారు చిన్ననాటి బాలమిత్రుడు నమ్మిన ప్రాణ స్నేహితుడు మాట ఇచ్చి మరణం పొందే వరకు వెంట నడిచిన వ్యక్తి బ్రిటిష్ వారికి ముప్పు తిప్పలు పెట్టి వీరమరణం పొందిన గొప్ప బాహుబలి అన్నారు వడ్డెర జాతి ప్రజలు ఎంతో గొప్పగా చెప్పుకునే వడ్డే ఓబన్న జయంతిని జనవరి 11వ తేదీ కల్లా కూటమి ప్రభుత్వం త్వరలో జీవోను విడుదల చేయాలని అన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఓబన్న జయంతిని అధికారి రూముగా నిర్వహించేందుకు తగిన ఆదేశాలు అధికార యంత్రాంగానికి ఇవ్వాలని రాష్ట్ర వడ్డెర్ల 40 లక్షల వడ్డరులు వెయిట్ చేస్తున్నారని అన్నారు.

# సత్ ప్రవర్తన కలిగి సమాజంలో పౌరులుగా జీవనం సాగించాలి.!

## -నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని కౌన్సెలింగ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జనవరి 06: నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లాలో నేర నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి చెప్పి మంచి పౌరులుగా జీవించాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

# కరపత్రం విడుదల చేసిన ఆర్ ఐ ఓ గురువయ్య శెట్టి.



ఆంధ్ర ప్రగతి కర్నూలు జనవరి 06: కర్నూలు జిల్లాలో రెవల్యూషనరీ స్టూడెంట్ యూనియన్ రాష్ట్రస్థాయి సమావేశాలు కరపత్రాలను ఆర్ ఐ ఓ గురువయ్య శెట్టి విడుదల చేశారు. ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్ మాట్లాడుతూ ఈనెల జనవరి 10,11 తేదీల్లో గుంటూరులో ఉన్నటువంటి నాగార్జున యూనివర్సిటీలో రాష్ట్రస్థాయి సమావేశాలు జరుగుతున్నాయని ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి జిల్లాలోని అధ్యక్షులు కార్యదర్శులు నాయకులు దాదాపు 350 మంది పాల్గొంటున్నారని విద్యార్థులు విద్యార్థులు పెద్ద సంఖ్యల హాజరవుతున్నారని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుకుంటూ ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా నగర కార్యదర్శి ఏ .శ్యాం ప్రసాద్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి.

## -ప్రతి అర్జీని క్షుణ్ణంగా చదవండి. -పిజిఆర్ఎస్ లో స్వీకరించిన 170 సమస్యలు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 06: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్న ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత కాల పరిమితిలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్వీకరించిన అర్జీలు అర్జీలను క్షుణ్ణంగా చదివి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి అర్జీదారునికి సరైన ఎండార్స్మెంట్ ఇస్తూ రసీదు పొందాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదులు రీఓపెన్ కావడానికి గల కారణాలకు సంబంధించి దాదాపు పది అంశాలపై అధికారులకు సూచనలు ఇచ్చారు. 24 గంటల లోపల పరిష్కరించాల్సిన మూడు ఫిర్యాదులు, 34 రీఓపెన్ అయిన ఫిర్యాదులు, 20 సీఎంఓ కార్యాలయపు ఫిర్యాదులు, ఇంకా బియాండ్ ఎస్ఎల్ఏ లో ఉన్న అర్జీలపై తక్షణమే స్పందించి క్లియర్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డీఈఓ కార్యాలయానికి సంబంధించి 24 గంటల నుండి 48 గంటల లోపల ఉన్న పెండింగ్ దరఖాస్తులన్నీ ఈరోజే క్లియర్ చేయాలని లేని పక్షంలో బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్తాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇంకా ఎంప్లాయిస్ హౌస్ హెూల్డ్ డేటాలో 93 వేల మంది నమోదు కాలేదని, నంద్యాల పట్టణంలోనే 21 వేల మంది ఉన్నారని ఆధార్ లింక్ చేసి హౌస్ హెూల్డ్ డేటాలో నమోదు కావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ మాట్లాడుతూ బండి ఆత్మకూరు, పాములపాడు, జూపాడుబంగ్లా, బనగానపల్లి, సంజామల మండలాలలో పెండింగ్ లో ఉన్న ఫ్రీ హెూల్డ్ భూముల డేటాను క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేయాలని ఆర్డీఓ, సంబంధిత తాసిల్దార్లను ఆదేశించారు.

పిజిఆర్ఎస్ స్వీకరించిన కొన్ని సమస్యలు.

ఆళ్లగడ్డ మండలానికి చెందిన వెంకటేశ్వర్లు తనకు జీవనాధారం ఏమి లేదని తనకు ప్రభుత్వ పింఛన్ మంజూరు చేయవలసినదిగా కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

నందికొట్కూరు మండల వాస్తవ్యుడు శ్రీనివాసులు తన రెండు కాళ్ళు పనిచేయటం లేదని తాను ప్రస్తుతం వాకర్ సహాయంతో నడుస్తున్నానని ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ కుటుంబ అవసరాలకు సరిపోవడం లేదని తనకు మూడు చక్రాల సైకిల్ మంజూరు చేయవలసినదిగా కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

నంద్యాల మండలం రైతు నగరానికి చెందిన షేక్ ఖజాబీకి సర్వే నంబర్ 113/2 లో 3 ఎకరాల భూమిలో 30 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్నాననీ నా పేరు ఆన్లైన్లో నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 170 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ విథిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# ఓటర్ల తుది జాబితా ప్రచురణ.

## -డిఆర్ఓ రాము నాయక్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 06:భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం చేపట్టి తుది ఓటర్ల జాబితా విడుదల చేశామని జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ తెలిపారు. సోమవారం డిఆర్ఓ ఛాంబర్ లో తుది ఓటర్ల జాబితా పత్రలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు.ఈ సందర్భంగా డిఆర్ఓ రాము నాయక్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమ అనంతరం జిల్లాలో 13,92,036 మంది ఓటర్లు ఉన్నారన్నారు. జిల్లాలోని 1629 పోలింగ్ స్టేషన్ పరిధిలో పురుష ఓటర్లు 6,81,581మంది, మహిళా ఓటర్లు 7,10,193 మంది, ఇతరులు 262 మంది ఉన్నారన్నారు. అన్ని నియోజకవర్గాల పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఈఆర్వోలు తుది ఓటర్ల జాబితాను విడుదల చేసి ప్రదర్శిస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ తరఫున నాగ శివ సాయి సందీప్, సిపిఎం తరపున పీ.నరసింహులు, కాంగ్రెస్ పార్టీ తరపున రియాజ్ భాష, టిడిపి తరపున శివరామిరెడ్డి ఎన్నికల విభాగపు సూపర్డెన్డెంట్ జయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పౌర గుర్తింపు సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి





కర్నూలు ప్రతినిధి జనవరి 06-(రిపబ్లిక్ న్యూస్) ప్రభుత్వ ప్రయోజనాలు పొందుతూ ఏ సచివాలయ పరిధిలో నమోదు కాని పౌరులను త్వరితగతిన గుర్తించి, వారు తమ సచివాలయ పరిధిలో ఉన్నట్లు ధృవీకరించాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రత్యేక అధికారులు, సచివాలయ సిబ్బందితో కమిషనర్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వివిధ రకాల ప్రయోజనాలు పొందుతూ, ఏ సచివాలయ పరిధిలో నమోదు కాని పౌరులు నగరంలో దాదాపు 47,700 మంది వరకు ఉన్నారని, వివరాలు ప్రభుత్వం ఆయా సచివాలయాలకు పంపించనున్నారు. వారిని గుర్తించి తమ సచివాలయ పరిధిలో ఉన్నట్లు సిబ్బంది ధృవీకరించాలని పేర్కొన్నారు. ఈ సర్వే త్వరితగతిన పూర్తి చేసేందుకు నగర పౌరులు సైతం సహకరించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష్ణ, సూపరింటెండెంట్ మంజూర్ బాష, ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలన పోస్టర్ ను ఆవిష్కరణ.

## -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 06:
కుష్టి వ్యాధి నిర్ధారణ కోసం ఈనెల 20వ తేదీ నుండి వచ్చే నెల 2వ తేదీ వరకు ఇంటింటి సర్వే కార్యక్రమం చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ ఎస్ లో భాగంగా కుష్టి వ్యాధి నిర్మూలన గోడ పత్రికను కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, వైద్యాధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ కుష్టి వ్యాధి నిర్ధారణ కోసం చేపట్టే ఇంటింటి సర్వే కార్యక్రమంలో ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు చురుకుగా పాల్గొని కుష్టి వ్యాధి లక్షణాలపై స్వీయ పరీక్షలు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్పర్శ లేని మచ్చలు, రాగి రంగు మచ్చలు, పొడి చర్మంపై బుడిపలు తదితర లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించి వైద్య కేంద్రాలకు తీసుకురావాలన్నారు. 2027 సంవత్సరం నాటికి కుష్టి వ్యాధి లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు దృఢ సంకల్పంతో సర్వే నిర్వహించాలన్నారు. సర్వేను హేతుబద్ధంగా నిర్వహించేందుకు 1611 బృందాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. స్త్రీ లలో అనుమానిత రోగులను గుర్తించేందుకు ఆశ వర్కర్లను, మగవారిలో కుష్టి అనుమానిత రోగులను పరిశీలించేందుకు మగ వాలంటీర్లు ఏర్పాటు చేశామన్నారు. కుష్టి వ్యాధి ఎలా వస్తుంది, అపోహలు ఏమిటి, రోగిని ఎలా ఆదరించాలి, వ్యాధి లక్షణాలు గుర్తించి సంపూర్ణ చికిత్స అందించేందుకు వైద్య బృందాలు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటివరకు 85 మంది కొత్త రోగులను గుర్తించి వారికి చికిత్స నిర్వహించడం జరుగుతుందన్నారు. గత పదేళ్లల్లో 1757 మంది కుష్టి రోగులను గుర్తించి వైద్య

# జిల్లా కేంద్రంలో రక్త నిల్వ కేంద్రం ఏర్పాటు.!

## -ఉమామి తబ్లీగ్ ఇజ్ తేమా కార్యక్రమ ఏర్పాట్లలో లోపాలు లేకుండా చూడండి.

## -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 06:
కొత్త సంవత్సరంలో నంద్యాల పట్టణంలోని మైనర్ ఇరిగేషన్ కార్యాలయంలో రక్త నిల్వ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా వివిధ అభివృద్ధి అంశాలపై కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో నంద్యాల పట్టణంలోని మైనర్ ఇరిగేషన్ కార్యాలయపు భవనంలో రక్త నిల్వ కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి ల్యాబ్, మెడికల్ పరికరాల కొరకు కలెక్టరేట్ నుండి 15 లక్షలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సర్వజన వైద్యశాల నిధులతో బ్లడ్ రిఫ్రిజిరేటర్స్ సెంట్రిఫ్యూజ్ , జీరో టిడిఎస్ ప్లాంట్ ఏర్పాటుతో పాటు థైరాయిడ్ టెస్ట్ నిర్వహించేందుకు పరికరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. జనన, మరణ ధృవీకరణ పత్రాల జారీకి సంబంధించి సచివాలయ సిబ్బందికి ఓరింటేషన్ కార్యక్రమం నిర్వహించి పుట్టిన బిడ్డకు జనన ధ్రువీకరణ పత్రాలు, మరణించిన వ్యక్తులకు మరణ ధ్రువీకరణ పత్రాలు



నిర్ణీత గడువులోగా సంబంధిత వ్యక్తులకు పత్రాలు పంపిణీ చేసేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఈ కేవైసీ పూర్తి చేసి కంప్యూటరికరించేలా సచివాల సిబ్బందికి ఆదేశాలు జారీ చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఆత్మకూరు పట్టణంలో నేటి నుండి మూడు రోజులపాటు నిర్వహించే ఉమామి తబ్లీగ్ ఇజ్ తేమా కార్యక్రమానికి సంబంధించి ప్రతిరోజు మూడు లక్షల మంది వస్తున్న నేపథ్యంలో చేస్తున్న ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పర్యవేక్షించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయడంతో పాటు, వైద్య శిబిరాలు, విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి డ్యూటీ పాసులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతన సంవత్సర సందర్భంగా జిల్లా అధికారుల నుండి సేకరించిన స్టడీ మెటీరియల్ ను జిల్లాలోనీ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో పదవ తరగతి చదువుతున్న 22,500 మంది విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి జిల్లా అధికారి సంక్షేమ వసతిగృహానికి వెళ్లి స్టడీ మెటీరియల్ పపిణీ చేసి ప్రతి విద్యార్థి పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యేలా ఆశీర్వదించి ప్రోత్సహించాలన్నారు. వచ్చే వారం నుండి పదవ తరగతి పరీక్షల సంసిద్ధతపై ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలతో తాను సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. గత సంవత్సరం పదవ తరగతి పరీక్షల ఉత్తీర్ణత శాతంలో 19వ స్థానంలో ఉన్నామని గుర్తు చేస్తూ సాధన, సంకల్ప బలం ఉంటే వంద శాతం ఉత్తీర్ణత సాధించడం కష్టమేమీ కాదని కలెక్టర్ స్పష్టం చేశారు.

# ఇంటి స్థలాలు ఇవ్వాలి పొలాలలో ఇండ్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం ఐదు లక్షలు మంజూరు చేయాలి

## రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి k.జగన్నాథండిమాండ్ .

కర్నూల్, జనవరి 06 ఆంధ్ర ప్రగతి
భారత కమ్యూనిస్టు పార్టీ కర్నూలు నగర సమితి ఆధ్వర్యంలో నగరంలోని పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని ఇంటి స్థలాలలో ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని చేస్తున్నటువంటి రిలే నిరాహార దీక్షలకు కే జగన్నాథం ఈరోజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి సిపిఐ నగర సహాయ కార్యదర్శులు కామ్రేడ్ జి చంద్రశేఖర్ కామ్రేడ్ డి శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన కే జగన్నాథం మాట్లాడుతూ కర్నూలు నగరంలోని పేదలకు గత 15 సంవత్సరాలుగా సొంత ఇల్లు లేక ఇంటి అద్దెలు కట్టుకోలేక చాలా ఇబ్బందులు పడుతున్నారని అనేక పనుల పైన పిల్లల చదువుల కోసం గ్రామాలు వదిలి పట్టణం చేరుకొని



గౌండ పని అమాలి పని మట్టి పని చేసుకుంటూ జీవనం చేస్తున్న పేదలకు ప్రభుత్వం చెప్పినట్టుగా రెండు సెంట్లు స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని అలాగే ఇసుక సిమెంటు స్టీలు ప్రభుత్వమే ఫ్రీగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు .అలాగే నగరంలో విపరీతంగా ట్రాఫిక్ పెరిగిపోతున్నది ట్రాఫిక్ సమస్యను పరిష్కారం కోసం ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మాణం చేపట్టాలని తక్షణమే జిల్లా కలెక్టర్ కలుగజేసుకొని మడుగుతున్న సమస్యలను పరిష్కారం కోసం కృషి చేయాలని లేని పక్షంలో పదో తారీకు ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు .ఈ రిలే నిరాహార దీక్షలో రైతు కూలి సంఘం జిల్లా నాయకులు సుంకన్న కార్యవర్గ సభ్యులు ఎం బిసన్న ఏఐటియుసి నగర డిప్యూటీ కార్యదర్శి రామాంజనేయులు హోటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పురుషోత్తం నాగేంద్ర రంగనాయకులు మహిళా సంఘం నాయకులు రబియా మున్ని దేవి బాయ్ ధనలక్ష్మి సిపిఐ నగర నాయకులు రామాంజనేయులు పాల్గొన్నారు ఈ దీక్షలకు మద్దతుగా వాల్మీకి సంఘం నాయకులు మహేష్ దీక్షలో కూర్చున్న మద్దతుగా పూలమాలవేసి సంఘీభావాన్ని తెలియజేశారు.

# ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలియజేయుచున్నాము.

## -సత్రం రామకృష్ణుడు



కర్నూల్ జనవరి 0 6 ఆంధ్ర ప్రగతి
కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం రాష్ట్రంలో పేద ప్రజలు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములను సొంతం చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న 22 ఏ జాబితా భూములపై నిషేధం ఎత్తివేత నిర్ణయం తీసుకోవడం పట్ల కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం అధ్యక్షులు సత్రం రామకృష్ణుడు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం చంద్రబాబు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలియజేయుచున్నము. గత కొన్నేళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా అధిక శాతం పట్టా భూములు22 ఏ జాబితాలో ఉండి చుక్కల భూములుగా నమోదు చేయండి అని, రిజిస్ట్రేషన్ నోచుకోకుండా క్రయ విక్రయాలు జరగకపోవడంతో సంబంధిత రైతులు, ఇంటి జాగాలు కొన్నవారు, వ్యాపారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాలను గ్రహించిన కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేద రైతులు బాధలు అర్థం చేసుకొని రైతులకు మేలు చేసేందుకు గొప్ప నిర్ణయం తీసుకున్నట్లు సత్రం రామకృష్ణుడు తెలియజేయడం జరిగినది. పరిస్థితులలో రాష్ట్రవ్యాప్తంగా 1కోటి 88 లక్షల ఎకరాల భూములు ఈ నిషేధిత జాబితాలో ఉన్నాయని, త్వరలోనే ఆ భూములపై నిషేధం ఎత్తివేస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రకటించడం హర్షించదగ్గ విషయమని సత్రం రామకృష్ణుడు తెలియ చేశారు.

# డంప్‌యార్డులో లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు



కర్నూల్ ప్రతినిధి
జనవరి 06ఆంధ్ర ప్రగతి
కర్నూలు ఈ నెల 8న గార్గేపురం డంప్‌యార్డులోని నగరపాలక కుక్కల సంతాన నియంత్రణ కేంద్రాన్ని, భారత జంతు సంక్షేమ బోర్డు సభ్యులు పరిశీలించనున్న నేపథ్యంలో అందుకు సంబంధించి, ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు.



సోమవారం గార్గేపురం డంప్‌యార్డులోని కుక్కల సంతాన నియంత్రణ కేంద్రాన్ని కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో కుక్కల బెడద నివారణకు వీధి కుక్కల సంతాన నియంత్రణ ఆపరేషన్ చేసే ప్రక్రియను పునః ప్రారంభించేందుకు భారత జంతు సంక్షేమ బోర్డుకు అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, వారి బృందం ఈనెల 8న వీధి కుక్కల సంతాన నియంత్రణ కేంద్రాన్ని పరిశీలిస్తుందని కమిషనర్ వెల్లడించారు. అనుమతులు వచ్చాక వీధి కుక్కలకు ఆపరేషన్లను ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్యధికారి విశ్వేశ్వర్ రెడ్డి, డిఈఈలు గంగాధర్, శ్రీనివాస్ రెడ్డి, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ బెల్ట్ షాపులు అరికట్టండి

## డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర నగేష్



కర్నూలు జనవరి 0 6ఆంధ్ర ప్రగతి
అక్రమ బెల్ట్ షాపులు అరికట్టాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర నగేష్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.
ఈరోజు జరిగిన ప్రజా పరిష్కార వేదికలో కలెక్టర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర నగేష్ కర్నూలు మండల అధ్యక్షులు సురేష్ మండల నాయకులు అంజి తో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో విచ్చలవిడిగా అక్రమంగా బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నారు అన్నారు. పగలు రాత్రి లేకుండా మందు అమ్మడం ద్వారా గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. గుంపులు గుంపులుగా ఉండే తాగుబోతులను చూసి మహిళలు రోడ్లపైకి రాలేనీ పరిస్థితి ఉందన్నారు. ఈ సమస్యపై నవంబర్ 24న ఎక్సైజ్ సీఐ కి వినతిపత్రం అందజేశామన్నారు. నెలరోజులు పూర్తయినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు.గతంలో ఇళ్లల్లో రహస్యంగా నిర్వహించే బెల్ట్ షాపులు ఇప్పుడు ప్రధాన రహదారిలో దాబాలను తలపించేలాగా నిర్వహిస్తున్నారని అన్నారు.తమరు జోక్యం చేసుకుని వెంటనే బెల్ట్ షాపులు నివారించాలని విజ్ఞప్తి చేశారు.

# జొహరాపురం దగ్గర గల బీడీ వర్కర్స్ ఇళ్ల స్థలాలకు ఒరిజినల్ పట్టాలను ఇవ్వాలి

కర్నూల్ జనవరి 0 6 ఆంధ్ర ప్రగతి
కర్నూలు నగరములోని జోహారాపురం పరిధిలోని 19వ వార్డు నందు గల బీడీ కార్మికులకు గతంలో శ్రీ ఎంఏ గఫూర్ గారు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కలెక్టర్, లేబర్ కమిషనర్ పేరు మీద ఐదు వేల రూపాయలు డిడి కట్టి స్థలాలను ఇప్పించడం జరిగింది. ఇది సెంట్రల్ వెల్ఫేర్ లేబర్ స్కీం కింద 2008 నాడు సెంట్రల్ ప్రభుత్వం సాంక్షన్ చేయించినది. నాటి నుండి ఐడి, రేషన్ కార్డులు లేకపోవడం బిల్లులు రాకపోవడం తదితర కారణాలతో ఇల్లు కట్టుకోవడంలో ఆలస్యం




అయినది .దీన్ని ఆసరాగా చేసుకొని ఇళ్ల స్థలాల కోసం భూములు ఇచ్చిన కొంతమంది రైతులు తమ యొక్క నష్టపరహారాన్ని పెంచుకొని తీసుకోవాలనే, ఉద్దేశంతో కోర్టుకుపోవడం జరిగింది. కోర్టులో ఆరు నెలల పాటు స్టేటస్కో విధించడం అయింది. మధ్యకాలంలో కొంతమంది రాజకీయ నాయకులు తమ యొక్క పలుకుబడిని ఉపయోగించుకొని మాజీ ఎమ్మెల్యేల సహకారంతో అక్కడ ఉన్న బీడీ కార్మికుల స్థలాలను కబ్జాలకు గురి చేస్తా ఉన్నారు. లబ్ధిదారుల ప్రమేయం లేకుండా అమ్మి వేయడం అనేది కూడా జరుగుతుంది. కాబట్టి తమరు మాపై దయవుంచి మా బీడీ కార్మికులకు ఒరిజినల్ పట్టాలను ఇస్తే మా స్థలాలను మేము కాపాడుకొని పట్టాలను బ్యాంకులలో ఇతర ఫైనాన్సులలో కుదువ పెట్టి తద్వారా మా ఇళ్లను కట్టుకోవడానికి అవకాశం కల్పించాలని తమరికి వినతి రూపేనా కోరుచున్నాము.

# రాష్ట్రస్థాయి సమావేశాలు కరపత్రం విడుదల చేసిన RIO గురువయ్య శెట్టి




కర్నూల్ జనవరి 0 6 ఆంధ్ర ప్రగతి
కర్నూలు జిల్లాలో రెవల్యూషనరీ స్టూడెంట్ యూనియన్ (RSU) రాష్ట్రస్థాయి సమావేశాలు కరపత్రాలను RIO గురువయ్య శెట్టి విడుదల చేశారు. RSU రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్ మాట్లాడుతూ ఈనెల జనవరి 10,11 తేదీల్లో గుంటూరులో ఉన్నటువంటి నాగార్జున యూనివర్సిటీలో రాష్ట్రస్థాయి సమావేశాలు జరుగుతున్నాయని ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి జిల్లాలోని అధ్యక్షులు కార్యదర్శులు నాయకులు దాదాపు 350 మంది పాల్గొంటున్నారని విద్యార్థులు విద్యార్థులు పెద్ద సంఖ్యల హాజరవుతున్నారని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుకుంటూ ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా నగర కార్యదర్శి %ూ% శ్యాం ప్రసాద్ RSUనాయకులు పాల్గొన్నారు.

# డాకింగ్ టెస్ట్‌ను వాయిదా వేసిన ఇస్రో




స్పాడెక్స్ మిషన్‌లో భాగంగా నిర్వహించిన డాకింగ్ టెస్ట్‌ను ప్రస్తుతానికి వాయిదా వేసినట్లు భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో తెలిపింది. షెడ్యూల్ ప్రకారం డాకింగ్ ప్రక్రియ ఈ నెల 7న జరగాల్సి ఉండగా.. 9వ తేదీకి వాయిదా వేసినట్లు పేర్కొంది. డాకింగ్ ప్రక్రియను వాయిదాకు గల కారణాలను వెల్లడించలేదు. కేంద్ర ఎర్త్ సైన్స్ మంత్రి జితేంద్ర సింగ్ స్పాడెక్స్ మిషన్‌కు ఇండియన్ డాకింగ్ టెక్నాలజీగా నామకరణం చేశారు. ఇది పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో ఇస్రో ఈ మిషన్‌ను చేపట్టింది. తొలిసారిగా డాకింగ్ టెస్ట్‌ను నిర్వహించనున్నది. మిషన్‌లో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన ఉపగ్రహాలను భూమి తక్కువ కక్ష్యలో ఒకదానితో మరొకదాన్ని ఇస్రో అనుసంధించనున్నది. ఇప్పటి వరకు, రష్యా, అమెరికా, చైనాకు మాత్రమే క్లిష్టమైన ఈ సాంకేతిక టెక్నాలజీ అందుబాటులో ఉన్నది.

ఇస్రో సైతం ఈ ఘనతను సాధించేందుకు రెడీ అవుతున్నది. ఇందులో ఇస్రో విజయవంతమైన డాకింగ్ టెక్నాలజీ కలిగిన నాలుగో దేశంగా భారత్ చరిత్ర సృష్టించనున్నది. ప్రక్రియలో భాగంగా దాదాపు గంటకు 28,800 కిలోమీట్ల వేగంతో ప్రయాణించే రెండు స్పేస్‌క్రాఫ్ట్‌లను అనుసంధానం చేస్తారు. టెస్ట్‌లో సెన్సార్ సెట్‌ని ఉపయోగించి ఉపగ్రహాల వేగాన్ని తగ్గించి.. ఆ తర్వాత ఒకదానితో ఒకటి అనుసంధానిస్తారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. భారతీయ డాకింగ్ మెకానిజంపై ఇస్రో ఇప్పటికే పేటెంట్ తీసుకుంది. డాకింగ్ అనేది సంక్లిష్టమై పక్రియ. ఎందుకంటే రెండు స్పేస్‌క్రాఫ్ట్‌లను కక్ష్యలో ఉంచాలి. ముఖ్యంగా ఒకదానితో మరొకటి ఢీకొట్టకుండా చూడాల్సి ఉంటుంది.

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ త్వరలో చంద్రయాన్-4 మిషన్‌కు సిద్ధమవుతుంది. చంద్రుడిపై నమూనాలను సేకరించనున్నది. ఈ మిషన్‌ను రెండు విడుతలుగా చేపట్టనున్నది. ఈ క్రమంలో డాకింగ్‌లో నైపుణ్యం సాధించడం తప్పనిసరని ఇస్రో చీఫ్ సోమనాథ్ వెల్లడించారు. ఇక స్పాడెక్స్ మిషన్‌లో భాగంగా డిసెంబర్ 30న శ్రీహరికోటలోని లాంచ్‌ప్యాడ్ నుంచి పీఎస్ఎల్వీ సీ-60 వాహహక నౌక నింగిలోకి దూసుకెళ్లింది. ఎస్‌డీఎక్స్01(చేజర్), ఎస్‌డీఎక్స్02(టార్గెట్) అనే 440 కిలోలు ఉన్న రెండు చిన్న ఉపగ్రహాలను ఈ వాహకనౌక నిర్ణీత భూ దిగువ కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. వీటిని భూమికి 470 కిలోమీటర్ల ఎత్తులో ఈ రెండింటినీ 3 మీటర్ల సమీపానికి చేర్చి డాకింగ్ ప్రక్రియ నిర్వహించనున్నారు.

# ఇప్పటికే భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా హెచ్‌ఎంపీవీ



**న్యూఢిల్లీ:** దేశంలో అత్యున్నత మెడికల్ బాడీ అయిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) బాంబు పేల్చింది. హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ ఇప్పటికే భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా 'సర్క్యులేషన్'లో ఉందని హెచ్చరించింది. అయితే శ్వాసకోశ వ్యాధుల పెరుగుదలను ఎదుర్కొనేందుకు భారత్ సన్నద్ధంగా ఉందని తెలిపింది. దేశంలో మూడు హెచ్‌ఎంపీవీ కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ఐసీఎంఆర్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. కాగా, భారత్‌తో సహా అనేక దేశాల్లో హెచ్‌ఎంపీవీతో సంబంధం ఉన్న శ్వాసకోశ వ్యాధుల కేసులు నమోదైనట్లు ఐసీఎంఆర్ తెలిపింది. ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ (ఐడీఎస్పీ) నెట్‌వర్క్, ఐసీఎంఆర్ డేటా ప్రకారం ఇన్‌ఫ్లూఎంజా లేదా తీవ్రమైన శ్వాసకోశ అనారోగ్యంలో అసాధారణ కేసుల పెరుగుదల పరిస్థితి దేశంలో లేదని పేర్కొంది. ఈ వైరస్ వ్యాప్తి పరిస్థితిని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించింది. అలాగే హెచ్‌ఎంపీవీ వ్యాప్తి ట్రెండ్‌ను ఈ ఏడాది అంతా ఐసీఎంఆర్ ట్రాక్ చేస్తుందని వివరించింది.

### కర్ణాటకలో హెచ్‌ఎంపీవీ కేసులు..
### అప్రమత్తమైన ఢిల్లీ ప్రభుత్వం

కర్ణాటక రాజధాని బెంగళూరులో, గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరంలో హెచ్‌ఎంపీవీ కేసులు నమోదైన నేపథ్యంలో ఢిల్లీ ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్‌ను అడ్డుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆరోగ్య, కుటుంబసంక్షేమ శాఖలకు ఢిల్లీ ఆరోగ్యశాఖ మంత్రి సౌరభ్ భరద్వాజ్ ఆదేశాలు జారీచేశారు. శ్వాసకోశ సంబంధ అనారోగ్యానికి దారితీసే ఈ వైరస్ విస్తృతమైతే తీసుకోవాల్సిన చర్యలపై అన్ని ఆస్పత్రులు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యమంత్రి భరద్వాజ్ సూచించారు. ఈ వైరస్ కట్టడికి సంబంధించిన చర్యలపై అప్‌డేట్స్ కోసం ఢిల్లీ ఆరోగ్య కుటుంబసంక్షేమ శాఖ ఎప్పటికప్పుడు కేంద్ర ఆరోగ్య శాఖతో సంప్రతింపులు జరుపుతుండాలని ఆయన ఆదేశించారు. ఈ విషయంలో ఏమాత్రం తాత్సారం చేయవద్దని హెచ్చరించారు. వైరస్‌కు సంబంధించి ఎలాంటి అప్‌డేట్స్ ఉన్నా తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని మంత్రి సూచించారు. వైరస్‌ను అడ్డుకునే ఏర్పాట్లకు సంబంధించి ఎలాంటి ఆదేశాలు, సూచనలు కావాలన్నా తనను ఫోన్‌లో సంప్రదించాలని ఆదేశించారు. ప్రతిరోజు మూడు ఆస్పత్రులను తనిఖీ చేయాలని, సంబంధిత రిపోర్టులను ఎప్పటికప్పుడు తనకు పంపించాలని ఢిల్లీ ఆరోగ్య కార్యదర్శికి మంత్రి ఆదేశాలు జారీచేశారు.

### వైరస్ పట్ల అప్రమత్తం..

అయితే ప్రస్తుతం చైనాలో వ్యాపిస్తున్న హెచ్‌ఎంపీవీ.. అదే జాతి ఇదేనా అనేది ఇంకా స్పష్టంగా తెలియలేదు. మరోవైపు మహారాష్ట్ర ప్రభుత్వం కూడా హెచ్చరికలు జారీ చేసింది. హెచ్‌ఎంపీవీ.. కి సంబంధించి ఆరోగ్య శాఖ ఒక సలహా జారీ చేసింది. ఈ నేపథ్యంలో ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలనేది ఇప్పుడు తెలుసుకుందాం. ఈ క్రమంలో హెచ్‌ఎంపీవీ.. సంక్రమణ ఇప్పటికే భారతదేశంతో సహా అనేక దేశాలలో వ్యాపిస్తోందని, వివిధ దేశాలలో సంబంధిత శ్వాసకోశ వ్యాధుల కేసులు నమోదయ్యాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో అందుబాటులో ఉన్న అన్ని మార్గాల ద్వారా వైరస్ వ్యాధిగ్రస్తుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

### హెచ్‌ఎంపీవీ.. వైరస్ విషయంలో పాటించాల్సిన జాగ్రత్తలు

1. తుమ్మేటప్పుడు, దగ్గుతున్నప్పుడు రుమాలు, గుడ్డ ఉపయోగించడం
2. దగ్గు, జలుబుతో బాధపడేవారు బహిరంగ ప్రదేశాలకు దూరంగా ఉండాలి
3. ఆల్కహాల్ ఆధారిత శానిటైజర్ ఉపయోగించండి
4. కరచాలనం చేయకూడదు
5. ఒకే రుమాలను అనేక మంది ఉపయోగించవద్దు
6. బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మివేయడం ఆపండి
7. ఇన్ఫెక్షన్ వస్తే సొంతంగా మందులు తీసుకోవాలి

# మహిళలకు రూ.2.500.. ప్రకటించిన కాంగ్రెస్



**న్యూఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో కాంగ్రెస్ పార్టీ మహిళల కోసం "ప్యారీ దీదీ యోజన"ను ప్రకటించింది. ఈ స్కీమ్ కింద మహిళలకు నెలనెలా రూ. 2,500 ఆర్థిక సాయం అందనుంది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకాన్ని అమలు చేస్తామని వాగ్దానం చేసింది. సోమవారంనాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఈ పథకాన్ని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందనే ధీమాను ఆయన వ్యక్తం చేశారు. కర్ణాటక మోడల్ తరహాలోనే 'ప్యారీ దీదీ' పథకాన్ని ఇక్కడ కూడా అమలు చేస్తామని, తొలి మంత్రివర్గ సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను ఖరారు చేస్తామని డీకే చెప్పారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా ఓటర్ల సంఖ్య గణనీయంగా ఉండటంతో పార్టీలన్నీ ప్రధానంగా మహిళా పథకాలపై దృష్టి సారిస్తున్నాయి. ఇటీవల మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయాన్ని సాధించింది. ఈ విజయంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ముఖ్యమంత్రి లడ్కీ బహిన్ యోజన' కీలక పాత్ర పోషించినట్టు రాజకీయ విశ్లేషకులు తేల్చిచెప్పారు.

### కాంగ్రెస్‌పై పెరుగుతున్న నమ్మకం

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుండటంతో ప్రజల్లోనూ నమ్మకం పెరిగినట్టు ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ తెలిపారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, జారా?ండ్, ఛత్తీస్‌గఢ్‌లలో ఏవైతే వాగ్దానాలు చేశామో వాటన్నింటిని అమలు చేశామని, ప్రజావిశ్వాసాన్ని పొందగలిగామని చెప్పారు. ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కలల్లో విహరిస్తుంటారని, 11 ఏళ్లుగా ఢిల్లీ పరిస్థితి దిగజారిందని, ఎడ్యుకేషన్ మోడల్, ఉచిత విద్యుత్, ఉచిత నీళ్లు, అవినీతిని అంతం చేయడం వంటి హామీలన్నీ పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరిలో జరగాల్సి ఉన్నాయి. ఢిల్లీలో 15 ఏళ్ల పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో 70 స్థానాలకు 60 సీట్లలో ఆప్ గెలుపొందగా, బీజేపీ 8 సీట్లు గెలుచుకుంది.

# మహాకుంభ్ ప్రయాగ్‌రాజ్ యుద్ధభూమిగా మారుతుంది.. ఖలిస్థానీ ఉగ్రవాది పన్నూన్ బెదిరింపులు



సిక్కు వేర్పాటువాద నాయకుడు, ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూన్ మరోసారి తీవ్ర బెదిరింపులకు పాల్పడ్డాడు. జనవరి 13 నుంచి ప్రారంభమయ్యే మహా కుంభమేళాను అడ్డుకుంటామని హెచ్చరించాడు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు జరగనున్న ఈ మహాకుంభ మేళాపై దాడులు చేసి భగ్నం చేస్తామని బెదిరింపులకు పాల్పడ్డాడు. ఈ మేరకు హిందూత్వ భావజాలానికి వ్యతిరేకంగా 'చలో ప్రయాగ్‌రాజ్'కు పిలుపునిచ్చాడు. లఖ్‌నవూ, ప్రయాగ్‌రాజ్‌లోని విమానాశ్రయాల్లో ఖలిస్తానీ, కశ్మీరీ జెండాలను ఎగురవేయాలని ఆయన మద్దతుదారులను కోరాడు. 'మహాకుంభ ప్రయాగ్‌రాజ్ 2025 యుద్ధభూమిగా మారుతుంది' అంటూ తీవ్ర బెదిరింపులకు పాల్పడ్డాడు. కాగా, పన్నూన్ ఇలా బెదిరింపులకు పాల్పడటం ఇదేమీ మొదటిసారి కాదు. గతంలోనూ అనేక సార్లు ఇలాంటి హెచ్చరికలే చేశాడు. భారత్‌లో సిక్కు వ్యతిరేక అల్లర్లు జరిగి 40 ఏళ్లు కావొస్తున్న సందర్భంగా ఎయిర్ ఇండియా విమానాలపై దాడి జరిగే అవకాశం ఉందని వాటిలో సిక్కులు ప్రయాణించొద్దని, ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ మూసివేస్తారని, అయోధ్య రామ మందిరం పునాదుల్ని పెకిలిస్తాం వంటి బెదిరింపులకు పాల్పడ్డాడు. ఉత్తరప్రదేశ్‌లోని గంగ, యమున, సరస్వతి (అంతర్వాహిని) నదుల సంగమ ప్రదేశం ప్రయాగ్‌రాజ్ ముస్తాబవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకూ 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. మహా కుంభమేళాకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ కుంభమేళాలో 45 కోట్లమంది భక్తులు పాల్గొని గంగాస్నానం ఆచరించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. దీనిలో పాల్గొనే భక్తుల సౌకర్యం కోసం 1,60,000 టెంట్లు, 1,50,000 మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నారు. 15,000 మంది పారిశుధ్య కార్మికులు పని చేస్తారు. 1,250 కిలోమీటర్ల పైప్‌లైనును సిద్ధం చేస్తున్నారు. 67 వేల ఎల్‌ఈడీ లైట్లు, 2 వేల సోలార్ లైట్లు, 3 లక్షల మొక్కలు ఏర్పాటవుతున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత కెమెరాలు, ఆర్ఎఫ్ఐడీ రిస్ట్‌బ్యాండ్స్, యాప్ ట్రాకింగ్‌లతో భక్తులను లెక్కిస్తారు.

## లోయలో పడిన బస్సు.. నలుగురు మృతి, 32 మందికి గాయాలు



**తిరువనంతపురం:** బస్సు లోయలో పడిన దుర్ఘటనలో నలుగురు ప్రయాణికులు మరణించగా.. మరో32 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన కేరళలోని కొటరక్కర-దిండిగల్ జాతీయ రహదారిపై సోమవారం చోటు చేసుకుంది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని.. సహాయక చర్యలు చేపట్టారు. అందులోభాగంగా క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. వారిలో పలువురి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే బ్రేక్ ఫెయిల్ కారణంగా ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీస్ ఉన్నతాధికారులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడులోని తాంజావూర్ పర్యటనకు వెళ్లిన యాత్రికులు తిరిగి స్వస్థలం అలప్పుజా జిల్లాలోని మావెలిక్కరకు తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందన్నారు. ఇడుక్కి జిల్లాలోని కల్లివాయల్ ఎస్టేట్ సమీపంలో ఈ రోజు ఉదయం ఈ దుర్ఘటన చోటు చేసుకుందని వివరించారు. ఈ ప్రమాదంలో మరణించిన నలుగురు మృతులు.. అరుణా హరి (55), రామ్మోహన్ (40), సంగీత (45), బిందు ఉన్నితాన్ (59)గా గుర్తించామన్నారు. వీరంతా మావెలిక్కర వాసులను చెప్పారు. పర్వత ప్రాంతంలో మలుపు తిరిగే క్రమంలో బస్సు బ్రేకులు ఫెయిల్ అయి.. అదుపు తప్పి 70 అడుగుల లోతు ఉన్న భారీ లోయలోకి పడి పోయిందన్నారు. స్థానికులు, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, విపత్తు నిర్వహణ సంస్థకు చెందిన సిబ్బంది సహాయంతో.. సహాయక చర్యలు చేపట్టామని పోలీస్ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. ఈ ప్రమాదానికి గురైన బస్సు కేరళ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్సు అని వారు పేర్కొన్నారు.

## ప్రెస్‌మీట్‌లో కంటతడి పెట్టిన ఢిల్లీ సీఎం



**న్యూఢిల్లీ:** బీజేపీ నేత రమేష్ బిధూరి తనపై చేసిన వ్యాఖ్యలపై ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి సోమవారంనాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కంటతడి పెట్టారు. రాజకీయాలు ఇంతగా దిగజారిపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. అతిషి ఇంటిపేరుపై బిధూరి చేసిన వ్యాఖ్యలు వివాదం కావడంతో ఆమె మీడియా ముందుకు వచ్చారు.

"రాజకీయాలు ఎందుకు ఇంతలా దిగజారిపోయాయి? ఆయన (బిధూరి) పదేళ్లుగా కల్కాజీ నియోజకవర్గానికి చేసిన పనులు ఉంటే వాటి గురించి చెప్పుకోవచ్చు. చేసిన పనుల ఆధారంగా ఓట్లు అడగొచ్చు. కానీ మా తండ్రిగారిని అవమానించడం సరికాదు" అని అతిషి ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి తన జీవితమంతా ఒక టీచర్‌గా పనిచేశారని, పేద, మధ్యతరగతికి చెందిన వేలాది మంది పిల్లలకు పాఠాలు చెప్పారని, ఇప్పుడు ఆయన వయస్సు 80 సంవత్సరాలని తెలిపారు. ఆయన నిజంగానే అస్వస్థతతో ఉన్నారని, ఎవరో ఒకరి సాయం లేకుండా నడవలేకపోతున్నారని చెప్పారు. ఎలక్షన్ల కోసమని తన తండ్రిపై ఆయన (బిధూరి) బురద చల్లుతారా? ఒక వృద్ధుడిపై నిందలు వేస్తారా? ఈ దేశ రాజకీయాలు ఇంతలా దిగజారిపోతాయని తాను ఎన్నడూ అనుకోలేదని అతిషి తెలిపారు.

### బిధూరి ఏమన్నారు?

అతిషి ఇంటిపేరు 'మార్లేనా' అని.. 'సింగ్'గా పేరు మార్చుకున్నారని రోహిణిలో జరిగిన బీజేపీ పరివర్తన ర్యాలీలో బిధూరి అన్నారు. కల్కాజీ సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన అతిషి కొద్ది కాలం క్రితమే తన ఇంటిపేరును వదులుకున్నారని చెప్పారు. కల్గాజీ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా రమేష్ బిధూరి పోటీ చేస్తున్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల దుశ్చర్య.. మందుపాతర పేలి ఎనిమిది మంది జవాన్లు మృతి



**రాయ్‌పూర్ :** ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడ్డారు. జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులకు పేలుళ్లకు పాల్పడ్డారు. బీజాపూర్ జిల్లా భేద్రే కుట్రు రహదారిలో ఐఈడీ పేలుళ్లకు మావోయిస్టులు పాల్పడ్డారు. ఐఈడీ పేలిన సమయంలో పోలీసుల వాహనంలో 15 మంది డీఆర్‌జీ జవాన్లు ఉన్నారు. 8 మంది జవాన్లతో పాటు డ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. జవాన్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. గాయపడ్డ జవాన్లను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అయితే కూంబింగ్ తర్వాత తిరిగి వెళ్తున్న జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని పేలుళ్లకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. పేలుడు జరిగిన పరిసర ప్రాంతాల్లో పోలీసులు కూంబింగ్ చేపట్టారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఘటనను బస్తర్ రీజియన్ ఐజీ ధృవీకరించారు.

## ఢిల్లీ ఓటర్ల తుది జాబితాను విడుదల చేసిన ఈసీ

**న్యూఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో ఓటర్ల తుది జాబితాను ఢిల్లీ ఎన్నికల కమిషన్ సోమవారంనాడు విడుదల చేసింది. అప్‌డేట్ చేసిన జాబితా ప్రకారం దేశ రాజధానిలో 1,55,24,858 మంది రిజిస్టర్డ్ ఓటర్లు ఉన్నారు. వీరిలో 84,49,645 మంది పురుష ఓటర్లు, 71,73,952 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఓటర్ల జాబిజాలో లేనివారు 2025 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం లేదని ఎన్నికల కమిషన్ తెలిపింది. ఎంత మంది కొత్త ఓటర్లను చేర్చారు, ఎంతమంది పేర్లను తొలగించారనే వివరాలు తాజా ఓటర్ల తాబితాలో ఈసీ పొందుపరిచింది. కాగా, మాజీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల పోటీ చేస్తున్న అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున ఓటర్లను తొలిగించారని ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ చేసిన ఆరోపణలను న్యూఢిల్లీ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ ఆఫీసర్ గత శనివారంనాడు తోసిపుచ్చారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక





# ట్రోల్స్‌తో డిప్రెషన్స్‌లోకి వెళ్లిపోయా

ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్న భామల్లో ఒకరు మీనాక్షి చౌదరి. ఈ బ్యూటీ గతేడాది దళపతి విజయ్‌తో ది గోట్ సినిమాలో మెరిసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత లక్కీ భాస్కర్‌తో బ్లాక్ బస్టర్ హిట్టందుకుంది. అయితే ది గోట్ సినిమా ఈ బ్యూటీ మాత్రం ఆశించిన స్థాయిలో బ్రేక్ ఇవ్వలేకపోయింది. త్వరలోనే అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేశ్ హీరోగా రాబోతున్న సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకులకు హాయ్ చెప్పనుంది. ఈ సినిమా జనవరి 14న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషనల్ ఇంటర్వ్యూలో మీనాక్షి చౌదరి తన లైఫ్‌లో ఎదుర్కొన్న కష్టతరమైన విషయాన్ని ఒకటి షేర్ చేసుకుంది. విజయ్‌తో కలిసి నటించిన ది గోట్ సినిమా విడుదలయ్యాక నా నటనపై ఆన్‌లైన్‌లో చాలా ట్రోల్స్ వచ్చాయి. ఈ ట్రోల్స్‌తో వారంపాటు నేను డిప్రెషన్‌లోకి వెళ్లేలా చేశాయంటూ చెప్పుకొచ్చింది మీనాక్షి చౌదరి. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మీనాక్షి చౌదరి మరోవైపు జాతిరత్నాలు హీరో నవీన్ పొలిశెట్టితో కలిసి అనగనగా ఒక రాజు సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇటీవలే ఈ మూవీ నుంచి విడుదల చేసిన వెడ్డింగ్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.



# పార్వతీదేవిగా కాజల్

మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచ మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. విష్ణు సరసన ప్రీతి ముకుందన్ కథానాయికగా నటిస్తుంద హిస్టారికల్ కం మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసింద ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే మూవీ నుంచి మోహన్ బాబు, మంచ విష్ణులతో పాటు మోహన్ లాల్, శరత్ కుమార్ తదితర ప్రముఖుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా స్టార్ బ్యూటీ కాజ అగర్వాల్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ శివుడి భార్య పార్వతి దేవిగా కనిపించబోతుంది. "ముల్లోకాల ఏలే తల్లి ! భక్తుల్ని ఆదుకునే త్రిశక్తి ! శ్రీ కాళ హస్తిలో వెలసిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక !" అంటూ ఫస్ట్ లుక్‌ను పంచుకున్నా మేకర్స్. ఈ సినిమాలో పరమశివుడి పాత్రలో అక్షయ్ కుమార్ నటిస్తుండగా.. పార్వతి పాత్రలో కాజల్ నటిస్తున్నట్లు వెల్లడించింది



# మణిరత్నం సినిమాకు బాలకృష్ణ కూతురు నో

టాలీవుడ్ సీనియర్ నటుడు నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం డాకు మహరాజ్. ఈ సినిమాకు బాబీ దర్శకత్వం వహిస్తుండగా.. అగ్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం జనవరి 12న సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా బాలకృష్ణ హోస్ట్ చేస్తున్న 'అన్‌స్టాపబుల్' షోకి డాకు మహరాజ్ టీం నుంచి దర్శకుడు బాబీ నిర్మాత వంశీ, మ్యూజిక్ డైరెక్టర్ థమన్ వచ్చి సందడి చేశారు. అయితే ఈ షోలో థమన్ అడిగిన పలు ప్రశ్నలకు బాలయ్య సమాధానమిచ్చారు. 'మీ ఇద్దరి అమ్మాయిల్లో ఎవరిని గారాబంగా పెంచారు?' అని థమన్ బాలయ్యని అడుగగా.. బాలయ్యా సమాధానమిస్తూ.. నా ఇద్దరు కూతుళ్లు బ్రాహ్మణి, తేజస్వినిలను తాను గారాబంగా పెంచానని అయితే తాను బ్రాహ్మణికి ఎక్కువగా భయపడతానని తెలిపారు. అయితే బ్రాహ్మణికి మణిరత్నం నుంచి ఒక సినిమా ఆఫర్ కూడా వచ్చిందని ఆయన తెలిపాడు. అయితే మణిరత్నం ఇచ్చిన ఆఫర్‌ని బ్రాహ్మణి రిజెక్ట్ చేసిందని చెప్పుకోచ్చారు. తనకు సినిమాలంటే అసలు ఆసక్తి లేదని అందుకే నో చెప్పిందని తెలిపాడు. అయితే నా చిన్న కూతురు తేజస్విని అయిన హీరోయిన్‌గా రాణిస్తుందని అనుకున్నాను కానీ ఆమె కేవలం అద్దంలో చూసుకుంటూ నటించేదని చెప్పుకోచ్చాడు బాలయ్య. ఇక నా తర్వాత సినిమాలలో మెగాస్టార్ చిరంజీవి అంటే బ్రాహ్మణికి చాలా ఇష్టమని బాలయ్య చెప్పుకోచ్చాడు.

# హన్సిక పై గృహహింస కేసు..

## పెట్టింది ఎవరో తెలిస్తే షాక్ అవ్వాల్సిందే..



అందాల భామ హన్సిక ఊహించని చిక్కుల్లో పడింది, ఆమె పై గృహహింస కేసు నమోదైంది. హన్సిక సోదరుడు ప్రశాంత్ భార్య ముస్కాన్ పెట్టిన గృహ హింస కేసు చర్చనీయాంశంగా మారింది. హన్సికతో పాటు ఆమె ఫ్యామిలీ మొత్తం మీద కేసు పెట్టింది ముస్కాన్. హన్సిక సోదరుడు ప్రశాంత్, ముస్కాన్ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ఈ ఇద్దరు 2021లో పెళ్లి పీటలు ఎక్కారు. అయితే ఇప్పుడు ఈ ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తాయి. దాంతో ఈ ఇద్దరు రెండుళ్లుగా విడిగా ఉంటున్నారు.
డిసెంబర్ 18న ముంబైలోని అంబోలి పోలీస్ స్టేషన్‌లో గృహ హింస కేసు పెట్టింది. తన అత్తా మామలతో పాటు తన భర్త ప్రశాంత్ సోదరి అయిన హీరోయిన్ హన్సికలు తమ వైవాహిక జీవితంలో జోక్యం చేస్తుకోవడంతో గొడవలు మొదలయ్యాయని. హన్సిక ఫ్యామిలీ మొత్తం మీద కేసు నమోదు చేసింది ముస్కాన్. తనను తనను మానసికంగా, శారీరకంగా చాలా రోజులు హింసించారని తన ఫిర్యాదులో పేర్కొంది హన్సిక. ఇక దేశముదురు సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది హన్సిక మోత్వాని. ఆతర్వాత తెలుగులో పలు సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. తెలుగు, తమిళ్ భాషల్లో సినిమాలు చేసి మెప్పించింది. ఇక ఇప్పుడు టీవీ షోకు జడ్జ్ గా వ్యవహరిస్తోంది. ఇటీవలే తమిళ్ లో లేడీ ఓరియేంటేడ్ సినిమాలు చేసింది. కానీ అంతగా సక్సెస్ సాధించలేకపోయింది హన్సిక.